తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 06 నవంబర్ 2024 | పేజీలు-18

## సర్వే నుండి ప్రభుత్వ ఉపాధ్యాయులను

# మినహాయించండి



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రేపట్నుంచి చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను -

మిగతా2లో

# పిల్లలపై స్మార్ట్ అటాక్



మీ పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇస్తున్నారా

అయితే తస్మాత్ జాగ్రత్త

వైద్యులు ఏం చెబుతున్నారంటే ?

పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న స్మార్ట్ ఫోన్స్, గ్యాడ్జెట్స్

దీని వల్ల భాషా నైపుణ్యాలు దెబ్బతింటున్నాయని అంటున్న వైద్యులు

మొదటి నుంచే ఇలా జరగకుండా చూసుకోవాలని సూచనలు

మొబైల్ ఫోన్లలో గేమ్స్, ల్యాప్‌టాప్‌లో వీడియోలు చూస్తున్న పిల్లలకు కళ్లతో పాటు వారి పద సంపద దెబ్బతింటోంది. దీని వల్ల పిల్లలు సహజ రంగులు గుర్తించకపోవడంతో పాటు గలగల మాట్లాడే చిన్నారులు సైతం మాట్లాడటంలో వెనుకబడుతున్నారు. ఏపీలో పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరానికి చెందిన సురేశ్? రెండేళ్ల వయసులో గలగల మాట్లాడుతూ అందరిని ఆకట్టుకునేవాడు. కానీ తర్వాత ఎవరితోనూ మాట్లడకపోవడం, పలుకుల్లో వెనుకబాటు ఉండడం, బిగ్గరగా అరవడం మొదలు పెట్టాడు. ఈ నేపథ్యంలో బాబును వైద్యులకు చూపిస్తే స్మార్ట్?ఫోన్? ప్రభావమే దీనికి కారణమని గుర్తించారు.



2

## టీచర్ ఉద్యోగార్థులకు గుడ్‌న్యూస్

- రెండో టెట్ నోటిఫికేషన్ వచ్చేసింది..
- నవంబర్ 5 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు
- ఇప్పటికే మే నెలలో ఒకసారి టెట్ నిర్వహించగా మరో మారు నోటిఫికేషన్ విడుదల చేయటం విశేషం.



2

## జనసేన అందరి పార్టీయా, కాదా?

- పవన్ కల్యాణ్‌పై మంద కృష్ణ మాదిగ తీవ్ర ఆగ్రహం
- మూడో మంత్రి వేరే సామాజిక వర్గం నుంచి ఎందుకు లేదని ప్రశ్న
- ఎన్నికల సమయంలో సీటు కోరితే ఇవ్వలేదని ఆవేదన
- పవన్ కల్యాణ్ మీద తమ ఆవేదన ఇప్పటిది కాదన్న మంద కృష్ణ
- హోంశాఖపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన మంద కృష్ణ

2



## జనసేన అందరి పార్టీయా, కాదా?

జనసేన అందరి పార్టీయా? లేక ఒకటి రెండు కులాల పార్టీయా? అని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ప్రశ్నించారు. కూటమి కేబినెట్లో జనసేన తరఫున ముగ్గురికి మంత్రి పదవులు దక్కాయని గుర్తు చేశారు. ఇందులో పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్‌కు మంత్రి పదవులు ఇవ్వడాన్ని తాము అర్థం చేసుకోగలమని... కానీ మూడో మంత్రి పదవిని మాత్రం బీసీకో... ఎస్సీకో... ఎస్టీకో ఇవ్వాలి కదా అన్నారు. నాయకుడిగా మీరు, మీరు కష్టకాలంలో ఉన్నప్పుడు నాదెండ్ల మనోహర్ మీ వెంటే ఉన్నారు కాబట్టి ఆయనకు ఇవ్వడాన్ని కూడా తప్పుబట్టనని చెప్పారు. కానీ మూడో పదవి ఇతర సామాజిక వర్గాలకు ఇవ్వాల్సిందన్నారు. అప్పుడే సామాజిక న్యాయం పాటించినట్లు అవుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉమ్మడి తూర్పుగోదావరిలో రెండు సీట్లను, ఉమ్మడి కడప జిల్లాలోని రైల్వేకోడూరులో జనసేన పోటీ చేసిందని, ఇక్కడ ఏదో ఒకచోట నుంచి తమ సామాజిక వర్గానికి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని తాము పవన్ కల్యాణ్‌ను కోరామన్నారు. మూడు ఎస్సీ స్థానాలలో తాము ఒక్కటైనా ఇవ్వాలని కోరితే వాటిని మాలలకు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడే తాము తమ అసంతృప్తిని వ్యక్తం చేశామని... కలిసి ఆవేదన వెళ్లగక్కుతామంటే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు.

### పవన్ మీద మా ఆవేదన ఇప్పటిది కాదు

పవన్ కల్యాణ్ అందరికీ పెద్దన్న పాత్ర పోషించాలనుకుంటే ఆ పార్టీ తరఫున బీసీ లేదా ఎస్సీ లేదా ఎస్టీలకు మంత్రి పదవి ఇవ్వలేదని ప్రశ్నించారు. జనసేన కేవలం కాపులకు మాత్రమే పెద్దన్నగా కనిపిస్తోందని... మాకు అయితే ఆయన పెద్దన్న కాదని విమర్శించారు. పవన్ కల్యాణ్ మీద తమ ఆవేదన ఇప్పటిది మాత్రమే కాదన్నారు.

### హోంశాఖపై పవన్ వ్యాఖ్యల మీద స్పందించిన మంద కృష్ణ

హోంమంత్రి అనిత శాఖ మీద పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల మీద మంద కృష్ణ స్పందించారు. పవన్ కల్యాణ్ శాఖలో ఏదో తప్పు జరిగితే మరో మంత్రి మాట్లాడటం సమంజసమేనా? అని ప్రశ్నించారు. ఆయన శాఖలో ఏదో లోపం జరిగితే... మరో మంత్రి కల్పించుకొని... పవన్ కల్యాణ్ వద్ద ఉన్న శాఖ నేను నడిపి చూపిస్తానని అంటే ఎలా ఉంటుంది? అని చురక అంటించారు. కేబినెట్ అంటే కుటుంబమన్నారు. హోంశాఖపై ఆయన చేసిన వ్యాఖ్యలను మంద కృష్ణ తప్పుబట్టారు.

## సర్వే నుండి ప్రభుత్వ ఉపాధ్యాయులను మినహాయించండి

-మొదటిపేజీ తరువాయి

వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించడం విద్య హక్కు చట్టం ఉల్లంఘననే. 36,559 ఎస్జీటీలను, 3414 మంది ప్రధానోపాధ్యాయులను ఈ సర్వేలో భాగం చేస్తూ నవంబర్ 1వ తేదీన విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధం. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకే పాఠశాలలు నిర్వహించాలనేది ఈ ఉత్తర్వుల సారాంశంగా కనిపిస్తున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మీ పాలన పుణ్యమా అని ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలపై ఉన్న నమ్మకం రోజురోజుకీ దిగజారుతున్నది. మీ నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాలు విద్యార్థులు, తల్లిదండ్రులకు తోడు ఉపాధ్యాయులకు శాపాలుగా మారుతున్నాయి. ఇప్పుడు కుటుంబ సర్వే పేరుతో టీచర్లు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం, ఉపాధ్యాయులను జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరీత్యాలలో సహాయ విధులు, పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబంధించిన విధులకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేస్తుంది. ఇవి కాకుండా మరేఇతర పనులకు వినియోగించకూడదని విద్యా హక్కు చట్టం నిర్దేశిస్తుంది. ఈ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కోసం ఉపాధ్యాయులను వినియోగించుకోవడం విద్యా హక్కు చట్ట ఉల్లంఘన కిందికి వస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ బడులలో చదివే పిల్లల తల్లిదండ్రులు అత్యధిక శాతం కూలినాలి చేసుకునే వారే. అకస్మాత్తుగా ఒంటి పూట బడులు నడపడం వలన పిల్లలకే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు ఉంటాయి. పిల్లల చదువులు కుంటుపడటంతో పాటు వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. కాబట్టి, విద్యా హక్కు చట్టాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.

# కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే 'హైడ్రా'

హైదరాబాద్ : కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే హైడ్రాను రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా నిర్ణయాల కారణంగా భూములు అమ్ముడుపోవడం లేదని బిల్డర్లు బాధపడుతున్నారని కేటీఆర్ తెలిపారు. శ్రీనగర్ కాలనీలో తెలంగాణ రియల్టర్స్ ఫోరమ్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం బిల్డర్లు కనీసం పర్మిషన్లు కూడా తీసుకోవటం కష్టమైపోతోంది. ఇటీవల ఒక పెద్ద బిల్డర్ వచ్చి మరో ఏడాదిలో పరిస్థితి మారకపోతే ఎంతో మంది చిన్న బిల్డర్లు చితికిపోతారని చెప్పారు. శక్తికి మించిన పెట్టుబడులు పెట్టాం. కానీ మా భూములు అమ్ముడుపోవటం లేదని బాధపడ్డారు. ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందంటే ప్రజల చేతుల్లో డబ్బులు లేకుండా ఈ ప్రభుత్వం చేస్తోందని కేటీఆర్ తెలిపారు.



రియల్ ఎస్టేట్ రంగం గురించి నా కన్నా ఎక్కువ ఎవరికి తెలుసని ముఖ్యమంత్రి అన్నాడు. మంత్రి పదవి గురించి అడిగితే గుంపు మేస్త్రి మాదిరిగా పనిచేస్తా అన్నాడు. మరి 11 నెలలు అయ్యింది. ఇప్పటివరకు రియల్ ఎస్టేట్ కు సంబంధించి ఒక్క మంచి నిర్ణయం తీసుకోలేదు. హైడ్రా అనే పేరుతో ఆలోచన లేకుండా చేస్తున్నారు. కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసం దాన్ని పెట్టారు. ప్రాజెక్టుకు లేక్ వ్యూ అని పేరు పెట్టాలంటే భయపడుతున్నారు. పర్మిషన్ కావాలంటే అది గాలిలో దీపం మాదిరిగా అయ్యింది. ప్రాజెక్టులు రద్దు చేస్తున్నారు, కొత్త ప్రాజెక్టులు లేవు, బిల్డర్లను బెదిరించి డబ్బులు కావాలని అంటున్నాడు. ఎందుకంటే ఆయన ఢిల్లీకి పంపించాలని కేటీఆర్ ఆరోపించారు. మార్కెట్‌లో ఎవరి దగ్గర డబ్బులు లేని పరిస్థితిని తీసుకొచ్చారు. నేను చెప్పేవన్నీ నిజాలని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. మా మీద కోపంతో వేల మంది కడుపులు కొట్టొద్దు. మంచి పనులు చేయండి. రైతు బంధు వేస్తే మళ్లీ ఆ డబ్బు ప్రభుత్వానికే ట్యాక్స్ రూపంలో వస్తుంది. రేవంత్ రెడ్డికి ఏం తెలియదు. తెలియదన్న విషయం కూడా ఆయనకు తెలియదు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అని అన్నారు. కానీ ఇప్పుడు ముక్కు పిండి మరీ ఎల్ఆర్ఎస్ వసూలు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు మీకు తెలియాలి. హెచ్ఎండీఏ పరిధిలో రిజిస్ట్రేషన్లను రద్దు చేశారు. ఇది మధ్యతరగతి ప్రజలకు ఎంతో నష్టం చేస్తుంది. ఎఫ్టీఎల్ లాంటి ప్లేస్‌లో కూడా రిజిస్ట్రేషన్లు జరిగాయి. ప్రభుత్వంలో ఒక చేయి ఏం చేస్తుందో.. మరో చేయికి తెలియదు. అందుకే రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తెలుసుకోవాలి. దానికి సంబంధించి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. మేము మీకు సంబంధించిన సమస్యలపై శాసన సభలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాం కేటీఆర్ స్పష్టం చేశారు.

హైడ్రా పేరుతో అనాలోచితంగా కూల్చివేయటంతో ఓ గర్భిణీ మహిళ 40 ఏళ్ల ఎలా ఈఎంఐ కట్టాలని ప్రశ్నించింది. మరి దీనికి హైడ్రానా, మున్సిపల్ శాఖనా? ముఖ్యమంత్రా? ఎవరు సమాధానం చెబుతారు. రెరాతో మాట్లాడుతూ లీగల్ ఒపీనియన్ తీసుకొని తెలంగాణ రియల్టర్స్ ఫోరమ్ మరింత బలపడాలి. మళ్లీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ గెలవటం ఖాయమని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. మేము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీకార చర్యలంటూ పిచ్చి పిచ్చి ఆలోచనలు చేయలేదు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేయాలని భావించాం. ప్రభుత్వం తన ఆలోచనను మార్చుకొని ప్రజలకు మంచి చేస్తే నిర్మాణాత్మక ప్రతిపక్షంగా సహకరిస్తాం. ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే మాత్రం ప్రధాన ప్రతిపక్షంగా మేము పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## పిల్లలపై స్మార్ట్ అటాక్

మొబైల్ ఫోన్లలో గేమ్స్, ల్యాప్‌టాప్‌లో వీడియోలు చూస్తున్న పిల్లలకు కళ్లతో పాటు వారి పద సంపద దెబ్బతింటోంది. దీని వల్ల పిల్లలు సహజ రంగులు గుర్తించకపోవడంతో పాటు గలగల మాట్లాడే చిన్నారులు సైతం మాట్లాడటంలో వెనుకబడుతున్నారు. ఏపీలో పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరానికి చెందిన సురేశ్? రెండేళ్ల వయసులో గలగల మాట్లాడుతూ అందరిని ఆకట్టుకునేవాడు. కానీ తర్వాత ఎవరితోనూ మాట్లడకపోవడం, పలుకుల్లో వెనుకబాటు ఉండడం, బిగ్గరగా అరవడం మొదలు పెట్టాడు. ఈ నేపథ్యంలో బాబును వైద్యులకు చూపిస్తే స్మార్ట్?ఫోన్? ప్రభావమే దీనికి కారణమని గుర్తించారు. తణుకులోని ఓ మహిళ వస్త్ర వ్యాపారం ప్రారంభించగా తన మూడేళ్ల బాలుడికి ఫోన్? ఇచ్చి పనిలో నిమగ్నమయ్యేవారు. బాలుడు పెరిగే కొద్దీ మాటలు రాకపోవడంతో వైద్యులకు చూపించారు. ప్రస్తుతం బాబుకి స్పీచ్‌థెరపీ చేయిస్తున్నారు. గతంలో ఇంట్లోని అమ్మమ్మ, నాయనమ్మలు చిన్నపిల్లలతో ముచ్చట్లు పెట్టి మాటలు నేర్పటం చూసేవాళ్లం. ప్రస్తుతం తల్లిదండ్రులు బిజీబిజీగా ఉండటం పిల్లలకు ఫోన్లు ఇచ్చి తమ పనిలో నిమగ్నమవుతున్నారు. దీని వల్ల పిల్లలు ఫోన్?కు అలవాటు పడడంతో భాషా నైపుణ్యాలు దెబ్బతింటున్నాయి. ఫోన్?ను ఎక్కువగా వాడే పిల్లల్లో పద సంపద తక్కువ ఉందని వైద్యులు చెప్పారు. కారణాలు అనేకం : పిల్లలకు స్మార్ట్‌ఫోన్ ఇవ్వడం వల్లే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. పనిలో ఉన్నారని, ఫోన్? చూపిస్తే తింటారని, ఫోన్? ఇస్తే కుదురుగా ఒకచోట కూర్చుంటారని ఇలా ఇతర కారణాలతోనూ పిల్లలకు ఫోన్లు ఇస్తున్నారు. దీంతో పిల్లలు స్మార్ట్?ఫోన్?కు అలవాటు పడి మాట్లాడటం లేదు. తల్లిదండ్రులకు పిల్లల మధ్య సంభాషణ ఉండటం లేదు. ఏపీలో భీమవరంలోని మూడేళ్ల బాబు మాతృభాష కాకుండా ఏదో తెలియని పదాలు పలికేవాడు. మొదట ఆ బాబు తల్లిదండ్రులు సరదాగా తీసుకున్నా తర్వాత పదాలు రావడంలేదని, పలకడంలేదని గుర్తించారు. దీంతో వైద్యులను సంప్రదించారు. మొదట నుంచే ఫోన్? ఇవ్వడం తగ్గించాలి : పిల్లలకు ఫోన్?కు దూరంగా ఉంచాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లల్లో కనిపించే సమస్యలు ఐదేళ్లలోపే గుర్తిస్తే త్వరగా నివారించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఫోన్లకు అలవాటైన పిల్లల్లో భాషా నైపుణ్యాలు పెరగవని అంటున్నారు. ఇలాంటి వారుకు తమకు కావాల్సింది దక్కకపోతే కొట్టడం, తలబాదుకోవడం, వస్తువులు విసిరేయడం వంటివి చేస్తుంటారని తెలిపారు. ఫోన్? ఇవ్వడాన్ని తగ్గించి అవసరమైతే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

## టీచర్ ఉద్యోగార్థులకు గుడ్‌న్యూస్

హైదరాబాద్ : ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. అన్నట్టుగానే ప్రభుత్వం ఏడాదిలోనే రెండో సారి టెట్ నోటిఫికేషన్ ఇవ్వటం విశేషం. గత మే లలో తొలిసారి టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన సర్కారు. తాజాగా మరో మారు నోటిఫికేషన్ ఇచ్చింది. వచ్చే ఏడాది జనవరిలో టెట్ నిర్వహించనున్నట్టు ప్రకటించింది. 2025 జనవరి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ పరీక్షను నిర్వహించనున్నారు. టెట్ రాసేందుకు ఆన్లైన్లో దరఖాస్తులు. అభ్యర్థులు నవంబర్ 5 నుంచి 20వ తేదీలోపు టెట్ రాసేందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ స్పష్టం చేశారు. పాఠశాల విద్యా అధికారిక వెబ్ సైట్లో మరింత సమాచారం పొందవచ్చని పేర్కొన్నారు. ఆగస్టులో జాబ్ క్యాలెండర్ విడుదల సందర్భంగా ప్రభుత్వం ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపిన విషయం తెలిసిందే. ఇప్పటికే మే నెలలో ఒకసారి టెట్ నిర్వహించగా మరో మారు నోటిఫికేషన్ విడుదల చేయటం విశేషం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు ఆరు సార్లు టెట్ పరీక్షలు నిర్వహించగా జనవరిలో జరిగేది ఏడోసారి కానుంది.

టెట్ రాసేందుకు అర్హత. టెట్ పేపర్-1కు డీఈడీ, పేపర్-2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు. స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్షకు హాజరుకానున్నారు. టెట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు తొమ్మిది సార్లు పరీక్షలు నిర్వహించగా జనవరిలో పదోసారి జరగనుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత మే పరీక్షతో కలుపుకొని ఆరుసార్లు పరీక్షలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్‌ను నిర్వహిస్తుండటం విశేషం.

# నేటి నుండి కుటుంబ సమగ్ర సర్వే

**-సర్వేకు ప్రజలు సహకరించాలి**

**-పంచాయతీ సెక్రటరీ రాజేందర్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ నవంబర్ 05 (ప్రజా జ్యోతి)**



ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుండి (బుధవారం) పెద్దాపూర్ గ్రామంలో (ఇంటింటి కుటుంబ సర్వే) సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే నిర్వహించడం జరుగుతుందని, కావున కుటుంబ సభ్యులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, భూమి ఉంటే పాసుబుక్ వంటి దువ పత్రాలు అందుబాటులో ఉంచుకొని సర్వేకు వచ్చిన ఎన్యుమరేటర్ కు సహకరించాలని, ఎవరైనా ఇతర ప్రాంతాలలో ఉంటే వారికి సంబంధించిన వారు సమాచారం ఇచ్చి సర్వే కు సహకరించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేంద రెడ్డి గ్రామ ప్రజలను కోరారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**-ఎంపీడీవో పద్మావతి**



**అలంపూర్ (ప్రజా జ్యోతి) నవంబర్ 05:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు మండలంలోని గ్రామాల ప్రజలు సహకరించాలని ఎంపీడీవో పద్మావతి కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం ఎంపీడీవో మంగళవారం ప్రజా జ్యోతితో మాట్లాడారు. సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక ,ఆర్థిక, విద్య, రాజకీయ, కుల) సర్వే నిర్వహించడానికి మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో తెలిపారు. ఇంటింటి సర్వే సందర్భంగా ప్రజలందరూ సహకరించాలని కోరారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గురించి వివరించారు. ఈనెల 6 నుండి సర్వే ప్రారంభమవుతుందన్నారు. మొదటి దశలో ఇంటింటికి వెళ్లి ఎన్యూమరీటర్లు ఇండ్ల జాబితా తయారు చేస్తారని తెలిపారు. సర్వే నిర్వహణకు మండలంలో 47 మంది ఎన్యుమరేటర్లు ఉన్నారనీ, మండలంలో 14 గ్రామ పంచాయతీలలో 7133 ఇండ్లను సర్వే చేసేందుకు బ్లాక్ ల వారీగా కేటాయించామన్నారు. సర్వే పై అవగాహన కల్పించేందుకు ఏన్యూమరేటర్లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు సర్వేలో పాల్గొంటారని అన్నారు. సర్వే కి వచ్చినప్పుడు ఇంటి యజమానీ, కుటుంబ సభ్యులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సర్వే సిబ్బందికి తగిన సమాచారం అందించి సహకరించాలని ప్రజలను కోరారు. భవిష్యత్తులో ప్రభుత్వము అమలు చేసే సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని ఎంపీడీవో తెలిపారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేయాలని ఎన్యూమరేటర్ లకు సూచించారు.

# పెద్దేముల్ ప్రభుత్వ కళాశాలను తనిఖీ చేసిన ఇంటర్ బోర్డు అర్జెడి జయప్రదా బాయి





**-ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి**

**-అద్యాపకులతో ప్రత్యేక సమావేశమైన ఇంటర్ బోర్డు అధికారులు**

**తాండూర్ నవంబర్ 5 ప్రజా జ్యోతి:**

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను ఇంటర్ బోర్డు అర్జెడి జయప్రదా బాయి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదులకు వెళ్లిన ఇంటర్ బోర్డ్ అధికారులు విద్యార్థులకు అందిస్తున్న భోధన విధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పలు సూచనలు చేశారు. వచ్చే వార్షిక పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కళాశాల అధ్యాపక బృందం పనిచేయాలని సూచించారు. విద్యార్థుల హాజరును పరిశీలించిన అధికారులు కళాశాల రికార్డులను పరిశీలించారు. ఉత్తమ ఫలితాలు సాదించెందుకు ఇంటర్ విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ జయప్రదా బాయి జిల్లా ఇంటర్ బోర్డు అధికారులు కళాశాల విద్యార్థుల సంఖ్యను మరింతగా పెంచేందుకు కళాశాల ప్రిన్సిపాల్స్ ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. అంతేకాకుండా విద్యార్థుల ప్రగతిని ప్రతి నెలా సమీక్షించాలన్నారు.అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు సెక్రెటరీ ఎన్. శంకర్, ప్రిన్సిపాల్స్ బృందం ఆధ్వర్యంలో ఆర్ జె డి జయప్రదా బాయిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్స్ నర్సింహా రెడ్డి, కుమార స్వామి, సురేశ్వర స్వామి, రూపా లక్ష్మి, వెంకటేశ్వర్ రావు, స్వర్ణ లత సీనియర్ అసిస్టెంట్ వినోద్, జూనియర్ అసిస్టెంట్ సలీమా బేగం, రికార్డు అసిస్టెంట్ ఇందిరమ్మ, ఆఫీస్ సబార్డినేట్ వెంకటయ్య పాల్గొన్నారు.

# వానకాలం వరి ధాన్యం కొనుగోలులో ఏలాంటి పొరపాట్లు లేకుండా చేపట్టాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





**గద్వాల నవంబర్ 05 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఖరీఫ్ 2024-25 వానాకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో ధాన్యం సేకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా జరిగే విధంగా చేపట్టాలన్నారు.ఈసారి ఇంతకుముందు లేని విధంగా సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించినందున, దొడ్డు రకంధాన్యం కలవకుండా వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సన్న రకం ధాన్యాన్ని గుర్తించే విధంగా యంత్రంపై అవగాహన కల్పించారు. పొట్టు తీసిన తర్వాత గింజ పొడవు 6 మి.మీ కంటే తక్కువగాను,వెడల్పు 2 మిల్లి మీటర్ల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా టి పి టి ద్వారా సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు.సన్న రకం దానం గుర్తించే పూర్తి బాధ్యత వ్యవసాయ అధికారులదే అని అన్నాడు. జిల్లాలో పండించిన వారి ధాన్యం సేకరణకు మొత్తం 59 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించి పూర్తి చేయాలన్నారు. అనంతరం వరి పంటకు మద్దతు ధర అనే పోస్టర్ను కలెక్టర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల,జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా రవాణా అధికారి వెంకటేశ్వరరావు, ఎల్డిఎం అయ్యపు రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్ల గ్రామంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**-ఓఎంఐఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్05:**

మద్దూర్ మండలం పల్లెర్ల గ్రామం లో ఓఎంఐఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం పప్రారంభించారు.గ్రామాలలో ఉన్న పేద,దిగువ,మధ్య తరగతి కి చెందిన జోగిని,దళిత,ఒంటరి మహిళ ఉచిత మహిళా 18-45 సం గల మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఆర్థికంగా ఎదగాలని మొదటగా 10 మిషన్ల ద్వారా 30 మహిళలకు ట్రైనింగ్ ఇస్తున్నట్లు కృష్ణ తెలిపారు.ఉమెన డెవలప్మెంట్ ద్వారా మెడికల్ క్యాంపులు కరోనా కష్ట కాలంలో 1500 కు పైగా నిత్యఅవసర సరుకులుఅందించమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఓ ఎం ఐ ఎఫ్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ నారాయణ,మాజీ ఎంపీటీసీ సంజీవ్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి నారాయణ,కాంగ్రెస్ యువనాయకులు దుబాయ్ కృష్ణ,టైలరింగ్ టీచర్ మౌనిక,సెట్విన్ ఇంచార్జ్ శ్రీనివాస్ హెల్త్ వర్కర్స్ వర్కర్స్,స్వాతి, శారదమ్మా, కేస్ వర్కర్ లక్ష్మి, 25 మంది టైలరింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్,నారాయణపేట,కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 05 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా సస్యశ్యామలంగా మారాలంటే మక్తల్ - నారాయణపేట - కోడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలని వ్యవసాయానికి సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజు మక్తల్ నియోజకవర్గం కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తమ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం నారాయణపేట జిల్లా ద్వితీయ మహాసభలు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నవంబరు 3, 4 తేదిలలో రెండు రోజులపాటు విజయవంతంగా జరిగాయని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందు ఉంచేందుకు మహాసభలో 12 తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు. 1.నారాయణపేట- మక్తల్- కొడంగల్ ఎత్తిపోతల పథకము పనులు వెంటనే ప్రారంభించాలి. 2.జిల్లాలో బీఈడీ, ఇంజనీరింగ్ ,పీజీ ,కాలేజీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. 3. జిల్లాలో పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. 4.మున్సిపల్ కేంద్రాలలో నూతన కోర్సులతో కూడుకున్న ఐటిఐ ఒకేషనల్ వంటి వృతి విద్య కాలేజీలను ఏర్పాటు చేయాలి. 5 సాగునుటి సమర్థ వినియోగానికి ప్రధాన వాగులు, గొలుసుకట్టు చెరువుల మధ్యలో చెక్ డ్యాములను నిర్మించాలి. 6.అన్ని మండలాల కేంద్రాలను కలిపె డబల్ రోడ్డు మంజూరు చేయాలి. 7.మక్తల్ -



నారాయణపేట రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలి. 8.నిర్మించాలి నేరేడగం భూత్పూర్ గ్రామాల నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ ని అమలు చేయాలి. 9.కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ మంజూరు చేయాలి. 10.జిల్లాలో పాలసీతాల కేంద్రాలను మంజూరు చేయాలి. 11.చేనేత, మత్స్య, గొర్రెల మేకల పెంపక,గీత,క్షౌర, రజక తాడితర వృత్తులకు చేయూత ఇవ్వాలి. అవసరమైన పనిముట్లు ,మార్కెట్ సదుపాయము, సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. 12.మక్తల్ నియోజకవర్గ కేంద్రమును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా గుర్తించాలి. మహాసభలలో సీపీఎం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక. జిల్లా కార్యదర్శిగా జి.వెంకటరామిరెడ్డి ,కార్యదర్శి వర్గ సభ్యులుగా గోపాల్, అంజలాగౌడ్ పుంజనూరు ఆంజనేయులు, బాల్ రామ్,జిల్లా కమిటీ సభ్యులుగా గోవింద్ రాజ్,కాశప్ప, నరహరి,అశోక్, బాలప్ప ,దస్తప్ప బొమ్మన్ పాడ్ బల్ రామ్ మహ్మద్ అలీ, శివకుమార్ లను ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకుంది.

## పెండింగ్ బిల్లులు అన్నీ విడుదల చేయాలి




**-పాత పెన్షన్ అమలు చేయాలి**

**-మల్లికార్జున్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్ 05:**

ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారము ఉద్యమాల ద్వారానే సాధ్యమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద పార్క్ దగ్గర జరిగిన జిల్లా ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా డిఏలు పెండింగ్లో ఉంటూ పిఆర్సి ప్రకటించకపోవడం వల్ల ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన ఆర్థిక నష్టం జరిగిందని వాపోయారు. నూతన ప్రభుత్వం వీటిని నెరవేరుస్తుందని ఆశతో ఎదురుచూసినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఇట్టి



సమస్యలు నెరవేరాలంటే ఖచ్చితంగా ఉద్యమ బాట పట్టాల్సిందే అనే ఉద్దేశంతో పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరిగిందని తెలిపారు. 317 బాధితులకు న్యాయం చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి వారికి సంపూర్ణ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంపు బాలరాజ్, నర్సప్ప, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సీతారాములు, నర్సింగప్ప, జ్యోతి, విజయ, నర్మద, విజయలక్ష్మి వివిధ మండలాల ప్రధాన కార్యదర్శులు చిన్న నరసింహులు, అంబరీష్, అనంతయ్య, ఆంజనేయులు, విజయరెడ్డి, శేఖర్ గౌడ్, శివశంకర్, రాకేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమగ్ర సర్వేకు గ్రామ ప్రజలందరూ సహకరించాలి

**కల్వకుర్తి, నవంబర్ 5 ( ప్రజా జ్యోతి ) :**



ప్రజా ప్రభుత్వం తీసుకున్నటువంటి ప్రతిష్టాత్మక నిర్ణయంలో భాగంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని జిల్లెల్ల స్పెషల్ ఆఫీసర్ ఆకాష్ అన్నారు. సోమవారం జిల్లెల్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ తిరుపతయ్య ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ఎన్యూ మరేటర్లను బ్లాక్ లుగా విభజించి,సర్వే నిర్వహణకు ఎన్యూమరెటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 6 నుంచి ఇంటింటికీ ఎన్యూమరేటర్లు వెళ్లి మొదటి దశలో ఇండ్ల జాబితా తయారు చేశామని తెలిపారు. ఇండ్ల జాబితా తయారీ లో ఇంటి అడ్రస్, కుటుంబ యజమాని పేరు వివరాలు సేకరిస్తారని, ప్రతి ఇంటికి స్టికర్ అంటించామని తెలిపారు. సర్వే నిర్వహణకు ఎన్యుమారేషర్లను, బ్లాక్ లుగా విభజించి150 ఇండ్లను ఒక బ్లాక్ గా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లెల్ల దేవాలయ కమిటీ చైర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుమ్మకొండ మహేందర్, బాల్ జంగయ్య, శ్రీశైలం, ప్రభాకర్ అంగన్వాడీ టీచర్ లక్ష్మి, మాజీ కో ఆప్షన్ నెంబర్ పాండు గౌడ్ జిల్లెల్ల గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వడ్లు కొనుగోలు చేయాలి

**-పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి**



**కల్వకుర్తి, నవంబర్ 5 ( ప్రజా జ్యోతి ) :**

ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలను కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వడ్లు కొనుగోలు చేయాలని పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని పిఎసిఎస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇన్చార్జిలకు ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి ఆదేశాలను అనుసరిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.అలాగే రైతులు తమ పంటలను కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించాలని, దళారుల నమ్మి మోసపోవద్దు అని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్, డైరెక్టర్లు వెంకటయ్య, ఫరీద్, సీఈఓ వెంకటరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## 700 ఏళ్ల ఇంద్రేశ్వరాలయాన్ని పునర్ధరించాలి

**-పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి**



**నాగర్ కర్నూల్ నవంబర్ 05 (ప్రజా జ్యోతి)**



నాగర్ కర్నూలు జిల్లాలోని తాడూరు మండల కేంద్రానికి దాదాపు 6 కిలోమీటర్ల దూరంలోఉన్న ఇంద్రకల్ గ్రామ పొలాల్లో కాకతీయుల కాలం నాటి శిథిలావస్థలో ఉన్న ఇంద్రేశ్వరాలయాన్ని పునరుద్ధరించి భావితరాలకు అందించాలని పురావస్తు పరిశోధకుడు ప్లీచ్ ఇండియా సీఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన ప్రముఖ సాహిత్య అభిమాని జర్నలిస్టు ముచ్చర్ల దినకర్,కవి ఎదిరేపల్లి కాశన్న లు ఇచ్చిన సమాచారం మేరకు ఇంద్రేశ్వరాలయాన్ని మంగళవారం సందర్శించినట్లు ఆయన తెలిపారు. గర్భాలయం, అర్ధమండలం, మహా మండలంతో పాటు ఉన్న ఇంద్రేశ్వరాలయం దాదాపు 700 సంవత్సరాల నాటి కాకతీయ ఆలయ వాస్తు శిల్పానికి అద్దం పడుతుందని ఆలయం విలువల ద్వారా శాఖలు శివలింగం దేవతలు మండపాలతో పాటు చక్కటి మహిషాసురమర్దిని శిల్పాలు నిర్లక్ష్యానికి నిలుపుటద్దంగా ఉన్నాయని,చరిత్రకు ప్రాధాన్యత గల శిల్పాలను భద్రపరిచి ఆలయాన్ని పునరుద్ధరించి మరమ్మతులు చేసి గత వైభవాన్ని సంతరించుకునేలా చేయాలని శివ నాగిరెడ్డి గ్రామస్తులకు విన్నపం చేశారు.ఈ కార్యక్రమంలో తూం వెంకటేశ్వర్ రెడ్డి, కొత్తపల్లి జానయ్య, తిరుపతయ్య తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాతృ మరణాల సంఖ్య తగ్గించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్






**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్05:**
జిల్లాలో మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు వైద్య పరంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మాతృ మరణాల సమీక్ష సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లా వైద్యశాఖ అధికారిని, ప్రోగ్రాం అధికారి, సూపరింటిండెంట్లు, గైనకాలజిస్టులు సమన్వయ సమావేశం నిర్వహించుకుని జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎంసి చెకప్ సమయంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు గమనిస్తారా ?లేదా? అని ఏఎన్ఎం లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీకి వైద్య సలహాలలో ఏ ఏ విషయాలు చెబుతారని ఆశా కార్యకర్తలను ప్రశ్నించారు. గర్భిణీ సమయంలో వచ్చే ప్రమాద సంకేతాల గురించి వైద్యాధికారులు ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు వివరంగా తెలియజేసి వారి ద్వారా గర్భిణీలకు సలహాలు సూచనలు ఇప్పించాలని ఆమె తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో ఉండే గైనకాలజిస్టులు ఎన్సీపీ కార్డులో గర్భిణీ లను పరీక్షించేటప్పుడు పూర్తి వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లాలో మాతృ మరణాలు చోటుచేసుకున్న వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో పాటు బాధిత కుటుంబ సభ్యులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శైలజ, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై. మల్లికార్జున్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ నరసింహారావు సగరి, క్యాతన్ తిరుపతి, భవానీ, శ్రీలత, ఏం. పీహెచ్ఈఓ గోవిందరాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాలయంలో వైభవంగా ఆకాశదీపోత్సవం



**నాగర్ కర్నూల్ నవంబర్ 05 (ప్రజాజ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారం సామూహికంగా జంట నాగుల స్వామి వారికి ప్రత్యేక పూజలు పంచామృతం పాలాభిషేకం అష్టోత్తర నామాలతో అర్చనలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ మాట్లాడుతూ జంట నాగుల స్వామిని పూజించిన వారికి సంతానం ఐశ్వర్యం చెవ్వు చర్మవ్యాధుల నుండి విముక్తి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. అనంతరం ధ్వజస్తంభం ముందు ప్రత్యేకంగా ఆకాశ దీపోత్సవం సామూహిక దీపారాధనలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. శివాలయం ముందు రామాలయం ముందు సామూహిక దీపారాధనలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్థం రవీందర్, మల్లేష్, గొల్ల రాములు, మన్నెపు రెడ్డి, నంద కిషోర్, పుల్లయ్య లక్ష్మీ కవిత, సుజాత, విజయ్, గిర లు పాల్గొన్నారు.

## ఉచిత ల్యూసిడా హ్యాండ్ రైటింగ్ శిక్షణకు విశేష స్పందన




**కుత్బుల్లాపూర్ నవంబర్ 5(ప్రజా జ్యోతి )**
జగద్గిరి గుట్ట డివిజన్ జగద్గిరి నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో మంగళ వారం జీతెందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఉచిత చేతి రాత శిక్షణకు విశేష స్పందన లభించింది. ఈ శిక్షణా కార్యక్రమంలో 56 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులు నేర్చున్న మెలుకువలతో మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి అన్నారు. శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా నాగులచవితి..



**మల్లంపేట్,నవంబర్ 5 (ప్రజాజ్యోతి):**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో గల మల్లంపేట్ లో మంగళవారం రోజున భక్తులు ఘనంగా జరుపుకున్నారు .ఉదయం నుండే దేవాలయాల్లో మరియు పుట్టల్లో పాలు పోసి నాగదేవతలను భక్తి శ్రద్ధలతో పూజించారు. పంచామృతాలు నైవేద్యం సమర్పించడం వల్ల సర్పదోషం తొలుగుతుందని, సంతానం లేనివారికి సంతానం కలుగుతుందని, అంతే కాకుండా ఫ్యామిలీలో సుఖ సంతోషాలు ఉంటాయని భక్తులు నమ్ముతారు.

## పెండింగ్ బిల్లులు అన్నింటిని చెల్లించాలి, పి ఆర్ సి ని అమలు చేయాలి



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**
ఎన్నికల సమయంలో తమ అవసరాలకు ఉద్యోగ, ఉపాధ్యాయులను ఆశల పల్లకిలో విహరింపజేసి, ఎన్నికల అనంతరం వారిని విస్మరించడం సరికాదని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్మ గ్రహ దీక్షలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ గేటు వద్ద బైఠాయించి నిరసన తెలిపారు.అనంతరం జాయింట్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అబ్దుల్ రెహమాన్ కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మురళితో పాటు అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చాలని, మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పీఆర్సీ ని వెంటనే అమలు చేసి, పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నింటిని ఏకకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా తపస్ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి నుంచి ఈరోజు జిల్లా స్థాయి వరకు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని, మొద్దు నిద్ర నటిస్తుందని, ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్లు అన్నిటిని నెరవేర్చాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను విస్మరించిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని, ఆ విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వం బకాయిపడ్డ నాలుగు కరువు బత్యాలను వెంటనే విడుదల చేయాలని, ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులు అన్నిటిని వెంటనే చెల్లించాలని కోరారు. నెల రోజుల్లోనే పీఆర్సీ అమలు పరస్తామని చెప్పిన ప్రభుత్వం, సంవత్సరకాలం అయినా ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని అనుకుంటుందని, ఉద్యోగ ఉపాధ్యాయుల కోరికలు నెరవేర్చకుండా వారు ఏ విధంగా ఈ ఉత్సవాల్లో పాల్గొంటారని ప్రశ్నించారు. రాష్ట్ర కార్యదర్శి పబ్బతి శ్రీనాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కులగణనలో ఎస్జీటీల కు మాత్రమే విధులను అప్పగించి ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల బాగోగులను గాలికి వదిలేసిందని అన్నారు. ప్రభుత్వం ఎస్ జి టి ల పట్ల అనుసరిస్తున్న వివక్ష మానుకొని, కుల గణన విధులను అందరు ఉపాధ్యాయులకు కేటాయించి తొందరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు మూసి వేయకుండా, విద్యా ప్రమాణాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగ నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి గార్మి నిదర్శనం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 5(ప్రజా జ్యోతి )**
ఐ ఎన్ టి య సితెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ గూడ ఐలయ్య గౌడ్ జగద్గిరిగుట్ట మద్దుం నగర్ దర్గా వద్ద మైనార్టీ సోదరులు ఏర్పాటుచేసిన గార్మి ఉత్సవంలో పాల్గొని ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ గార్మి మత సమరస్యానికి నిదర్శనమని అన్నారు భారతదేశంలో విభిన్న మతాలు సంస్కృతి కలిగిన భారత పౌరులు ఐక్యత చాటుతారని అన్నారు కుల మతాలకు అతీతిగా జరుపుకునే పండుగ గార్మి అని అన్నారు దర్గాలో పూలు వేసి ప్రార్థన చేశారు ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఏం ఏ హమీద్ కమిటీ సభ్యులు సాజిద్ ఖాన్ ఇస్సోన్ సులేమియా కాంగ్రెస్ నాయకులు బండి యాదగిరి నరసింహ తదితరులు పాల్గొన్నారు

# దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు





**-కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి**

**-కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి**

**-నాదులాపూర్ శివారులో వరి కోత పనులు పరిశీలించిన కలెక్టర్**

సంగారెడ్డి, నవంబర్ 5, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

రైతులు ఆరుగాలం శ్రమించి తాము పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం అందోల్ మండలం ,డాకూర్ ,నాదులాపూర్ లలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ – ఐ కె పి ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నాదులాపూర్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు . సరైన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తూకం వేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంట వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సీరియల్ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. చివరి గింజ వరకు కొనాలని అధికారులను ఆదేశించారు .కొనుకోలు కేంద్రాలవద్ద నిర్వహణ దారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు .ఈ సందర్భంగా గ్రామ శివారు లో హార్వెస్టర్ సహాయంతో నిర్వహిస్తున్న వరి కోత పనులను కలెక్టర్ పరిశీలించారు . హార్వేస్టర్ తో వరికొస్తున్న పొలం లోకి దిగి వరి కోతవిధానాన్నిపరిశీలించారు . వరి కోత యంత్రం వేగం ఎంత పెట్టి వరి కోస్తున్నారని యంత్ర యజమానిని ప్రశ్నించారు ? కోత సమయంలో మిషన్ ఆర్పిఎం 18 కన్నా ఎక్కువ ఉండేలా చూడాలని తద్వారా రైతుల ధాన్యంలో తాలు చెత్త లేకుండా నాణ్యమైన ధాన్యం వచ్చే అవకాశం రైతులకు సూచించరారు .అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. మధ్యాన్నం భోజన పథకాన్ని పరిశీలించారు. ఆహారంలో పోషకవిలువలను పరిగణం లోకి తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు . ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు .ప్రభుత్వ పాఠశాలలో మెరిట్ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు ఉపాధ్యాయుల విద్యా ప్రమాణాలు పై అవగాహన కల్పించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి జ్యోతి , అదనపు పి డి డి ఆర్ డి ఓ జంగారెడ్డి , ఐ కె పి సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకై కమ్యూనిటీ కాంటాక్ ప్రోగ్రామ్..

**-అదుపులోకి తీసుకున్న 10- మంది అనుమానిత వ్యక్తులు, 25- బైక్స్ మరియు 1-ఆటో**

**-వివరాలు వెల్లడించిన జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి**



సంగారెడ్డి, నవంబర్ 5, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఆదేశానుసారం మంగళవారం జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసులు, జిల్లా స్పెషల్ పోలీసులు మొత్తం 120 మంది పోలీసులతో జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల శేఖాపూర్ తాండాలో కమ్యూనిటీ కాంటాక్ ప్రోగ్రామ్ జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ( కార్డన్ అండ్ సర్చ్ ) నిర్వహించారు.ఈ సందర్భంగా డియస్పి మాట్లాడుతూ.. బయటి వ్యక్తులు లోపలికి రాకుండా ఒక కాంచె లాగా ఏర్పాటు చేసి, ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని, ఆంధ్ర ఒరిస్సా బార్డర్ స్మగలర్స్ తో కాంటాక్ట్ ఉన్నటువంటి 10-మంది అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా సరైన పత్రాలు లేని 26 వాహనాలు (25-బైక్‌లు, 01-ఆటో) లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనుమానాస్పదంగా కనిపించిన అపరిచితులపై నిఘా ఉంచాలని, గంజాయి, ఘట్కా మరియు గుడుంబా విక్రయదారులపై మరియు రవాణాదారులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సూచించారు.జిల్లాలో ఎవరైనా గంజాయి పండించిన లేక అక్రమ రవాణా చేసిన అట్టి వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని, అట్టి వ్యవసాయ భూమిని జప్తు చేసి, ప్రభుత్వానికి అప్పగించడం జరుగుతుందని, ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి సంక్షేమ పతకాలు అందవని హెచ్చరించారు. నేర ప్రవృత్తి కలిగిన ఎవ్వరైన జిల్లా పోలీసుల సమక్షంలో లొంగిపోవాలని సూచించారు.జిల్లాలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడానికి జిల్లా పోలీసు శాఖ నెంబర్ 8712656777 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డియస్పి వెంబడి జహీరాబాద్ టౌన్ సి.ఐ శివలింగం, జహీరాబాద్ రూరల్ సి.ఐ హనుమంత, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు, సబ్-డివిజన్ ఎస్ఐ లు, ఆర్.ఐ.లు రాజశేఖర్ రెడ్డి, రామ రావ్, డానియెల్ మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి.



బాలానగర్, నవంబర్ 05 (ప్రజా జ్యోతి) :

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ప్రారంభించనున్న కులగణనపై ప్రజలు, మేధావులు, వివిధ సామాజిక వర్గాల వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి హైదరాబాద్ బోయిన్ పల్లి (గాంధీ ఐడియాలజీ సెంటర్) లో నిర్వహించనున్న కులగణన సంప్రదింపుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొంటున్న ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ కి బోయిన్ పల్లి (చిన్న తోకట) వద్ద కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, కూకట్ పల్లి ముఖ్యనాయకులతో ఘన స్వాగతం పలికారు.

## చందానగర్ సర్కిల్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో అయ్యప్ప సొసైటీలో జోరుగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నా జిహెచ్ఎంసి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో ఎటువంటి అనుమతులు లేకుండా ఆరు ఏడు అంతస్తులు నిర్మిస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదని ఎవ్వరికీ తోచిన విధంగా వారు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.కానీ మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు.జిహెచ్ఎంసి అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతున్నాయి.అదేవిధంగా చాలామంది మధ్యవర్తులు అక్రమ నిర్మాణాలన్నీ మేము చూసుకుంటాం అని బిల్డర్ దగ్గర లక్షల్లో వసూలు చేస్తున్నారు.అలా కొంతమంది మధ్యవర్తులు కూడా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారులు మాత్రం క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు మామూళ్లకు అలవాటు పడి అక్రమ నిర్మాణదారులను జిహెచ్ఎంసి అధికారులు పెంచి పోషిస్తున్నారని స్థానికులు చెప్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 200, 300 గజాల్లో ఎటు చూసినా ఆకాశాన్నంటుతున్న బిల్డింగులే కనిపిస్తాయి మరి జిహెచ్ఎంసి అధికారులకు కనిపించడం లేదా? అని ప్రజలు అంటున్నారు.స్థానికులు స్వయంగా వచ్చి కంప్లైంట్ చేసిన పలు పత్రికలలో కథనాలు వచ్చిన తమకేమీ పట్టనట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఇక్కడి ప్రజలు చెప్తున్నారు.ఇప్పటికైనా జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించి పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కాలనీలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని మాజీ కార్పొరేటర్ రంగారావు జగద్గిరిగుట్ట సీఐకి వినతి




**కూకట్ పల్లి, నవంబర్ 05 (ప్రజా జ్యోతి) :**
బాలానగర్ సబ్ డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ ను మంగళవారం వివేకానంద నగర్ కాలనీ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో రాత్రి సమయంలో కొంతమంది యువకులు కాలనీలలో రాత్రి వేళల్లో తిరుగుతూ కాలనీ వాసును బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కావున స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలని కోరారు. ఇతర కాలనీలోని గుర్తుతెలియని వ్యక్తులు బస్తీలలో సంచరిస్తున్నారని తెలిపారు. బస్తీలు, కాలనీలలో స్థానికులను ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు.

## శిల్పా ఎవెన్యూ కాలనీలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**– కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు...**



**కూకట్ పల్లి, నవంబర్ 05 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి డివిజన్ పరిధిలోని శిల్పా ఎవెన్యూ కాలనీలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పెండింగ్ లో ఉన్న పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సత్వరమే పనులు పూర్తి చేయాలని కోరారు. ఇందులో ప్రధానంగా సివరేజీ పైప్ లైన్, రోడ్లు, స్ట్రీట్ లైట్లు సంబంధించిన పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. సాయి ప్రసాద్, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, స్ట్రీట్ లైట్స్ పుల్లారావు, మరియు ప్రభాకర్, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యేలు

**నాగర్ కర్నూల్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి)**




పెట్టుబడిలే లక్ష్యంగా ప్రభుత్వ అధికార పర్యటనలో భాగంగా టూరిజం శాఖ ఆధ్వర్యంలో లండన్ లో పర్యటిస్తున్న ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల ఎమ్మెల్యేలు,మంత్రి వ్యక్తిగత కార్యదర్శి నిరంజన్ లు మంగళవారం లండన్ లో జరుగుతున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

**–కొత్త కమిషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**



**కుత్బుల్లాపూర్ నవంబర్ 5(ప్రజా జ్యోతి )**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నేతలు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన కమిషనర్ ఎస్. హరీష్ ను కలిసి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కె సలీమా, నిరంజన్ తదితరులు కమీషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ తరపున కమిషనర్ కు మొమోరాండం సమర్పించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు జర్నలిస్టుల సమస్యలపై దాదాపు అరగంట సేపు కమీషనర్ తో చర్చించడం జరిగింది. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై చర్చించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య గత నలభై ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటి, దక్కన్ సొసైటీ, తెలంగాణ సొసైటీ తదితర సొసైటీలలో సభ్యులుగా ఉన్న జర్నలిస్టులతో పాటు ఏ సొసైటీలో లేని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాల ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికీ ఏ ఒక్క ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేయడంలేదని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.చిన్న పత్రికలకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయని, ఆ సమస్యలను పరిష్కరించి చిన్న పత్రికలను ఆదుకోవాలని అన్నారు. మీడియా అకాడమి ఛైర్మన్ అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణిపై వారు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై కమీషనర్ హరీష్ స్పందిస్తూ, జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

**– చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు**



**చేవెళ్ల నవంబర్ 05(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు అన్నారు. చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమగ్ర సర్వేను పూర్తిస్థాయిలో సంపూర్ణం చేయడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ నెల 6 నుంచి 30 వ తేది వరకు సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సమగ్ర సర్వేకు సంబంధించిన శిక్షణను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు ఇచ్చినట్టు తెలిపారు. సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల తదితర అంశాలకు సంబంధించి సంపూర్ణ వివరాలు సేకరిస్తామన్నారు. ఈ సర్వేలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, వివిఓ లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సీఆర్పీలు పాల్గొంటారని తెలిపారు. సుమారు 75 రకాల అంశాలకు సంబంధించిన వివరాలను సేకరించి, నిర్దేశించిన కోడ్ ల పద్ధతి ద్వారా పత్రాలలో నమోదు చేస్తారని తెలిపారు. 6 తేదీ నుండి ఎన్యుమనేటర్లకు కేటాయించిన గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తారని తెలిపారు. సేకరించిన పూర్తి సమాచారాన్ని కంప్యూటర్ లో డేటాను ఎంట్రీ చేసి 30 వ తేదీ లోపు సబ్మిట్ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు సమగ్ర సర్వే సిబ్బందికి తమ కుటుంబ పూర్తి వివరాలను సరైన సమాధానాలు, ఆధారాలు చూపిస్తూ సర్వేకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుండడం అభినందనీయం...

**–బాలానగర్ లైన్స్ క్లబ్ లో అదనపు గదులకు భూమి పూజ చేసిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా...**

**కూకట్ పల్లి, నవంబర్ 05 (ప్రజా జ్యోతి) :**




ప్రపంచవ్యాప్తంగా లైన్స్ క్లబ్ సేవలు అవసరమైన ప్రతి సందర్భంలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని బహుశా ఇలాంటి సంస్థ ప్రపంచంలోనే మరొకటి లేదని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన హాస్పిటల్ నూతన గదులకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ప్రజలు ఆపద సమయంలో ఉంటే తన ఆపన్న హస్తాన్ని ఇచ్చి లైన్స్ క్లబ్ ఆదుకుంటుందన్నారు. ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు. జబ్బు వచ్చిన తర్వాత చికిత్స తీసుకునే కంటే ఆ జబ్బు రాకుండా చూసుకోవడం మంచి పరిణామని రమేష్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సేవలు గ్రామాల్లోకి సైతం వెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పులి శివకుమార్ గౌడ్, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, సంజీవ, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్, బాల నరసింహ, అనిల్, నరేందర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ తృతీయ వార్షికోత్సవ కరపత్రికను ఆవిష్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

సంగారెడ్డి, నవంబర్ 5 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సదాశివపేట పట్టణంలోని మద్దికుంట చౌరస్తాలో నెలకొల్పినటువంటి శ్రీ వైష్ణవి మాత, హనుమాన్, ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయము తృతీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రికను మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన నివాసంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ హరిచంద్ర మహారాజ్ మాట్లాడుతూ తేది ఈనెల 13 బుధవారం నుండి 15 శుక్రవారం వరకు శ్రీ హరి చందర్ పూర్వమఠం నుండి శ్రీ వైష్ణవి హనుమాన్ ద్వాదశ జ్యోతిర్లింగముల వరకు 51 కలశములతో శోభాయాత్ర జరుగుతుందన్నారు. 13వ తేదీ రోజు గోపూజ, గజారోహణం, గణపతి పూజ, అగ్ని ప్రతిష్ట, గణపతి హెూమం, జరుగుతుందని, 15 వ తేదీన ఆవాహిత దేవత పూజ, మహ రుద్రాభిషేకం, శ్రీ రుద్ర హెూమం, పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమములు జరుగుతాయని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ అవధూత గిరి మహారాజు బర్దిపూర్, శ్రీశ్రీ దేవగిరి మహారాజ్ ముంగి స్వాములు విచ్చేయుచున్నారని తెలియపరిచారు. అనంతరం పులిమామిడి రాజు మాట్లాడుతూ ఇట్టి భగవత్ కార్యక్రమంలో



భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు . ఇట్టి కార్యక్రమంలో ఫుల్ సింగ్ మహారాజ్, లక్ష్మణ్, శివకుమార్ ముదిరాజ్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, నల్ల ఆనంద్ (చిన్న ), రాము, అఖిల్, నరేష్, మనోజ్, సోమ శంకర్, మునిపల్లి రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారుల పనితీరుపై సర్వే

-రాష్ట్రవ్యాప్తంగా అభిప్రాయ సేకరణ

-యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో నిర్వహణ

హైదరాబాద్ :

ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సేవకులుగా పనిచేయాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సలహదారులు ఆర్పీ పట్నాయక్ అన్నారు. మంగళవారం యూత్ పర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ అధికారుల పనితీరు, రాజకీయ నాయకుల అవినీతిపై సర్వే కార్యక్రమాన్ని అమీర్ పేటలోని తన ఆయన ప్రారంభించారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ, వారికి నిస్వార్థంగా సేవ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు కొంతమంది అవినీతికి పాల్పడుతూ సామాన్యులకు గురిచేస్తుందన్నారు. ఏఏ ప్రభుత్వ శాఖలలో ఎంత అవినీతి ఉంది, అధికారుల పనితీరు ఏలా ఉంది అనే పలు అంశాలపై సర్వే జరుగుతుందన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నవంబర్ 5 నుంచి డిశెంబర్ 5వరకు సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్వేలో యువతను, రైతులను,



మహిళలను అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి అభిప్రాయం సేకరిస్తున్నామన్నారు. సర్వే ఆన్లైన్, ఆఫ్లైన్ రెండు రకాలుగా చేస్తున్నామన్నారు. నెలరోజుల పాటు సర్వే చేసిన తర్వాత సర్వే రిపోర్టును యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ప్రధాన సలహదారులు మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ విడుదల చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి గాధిరాజు, కొన్నె దేవేందర్, వరికుప్పల గంగాధర్, బత్తిని రాజేశ్, కొమటి రమేశ్ బాబు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించి యాదవుల ఐక్యతను చాటాలి..

- ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

-షాద్నగర్ సదర్ వేడుకలకు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ను ఆహ్వానించిన సదర్ కమిటీ సభ్యులు

నందిగామ, నవంబర్ 05(ప్రజాజ్యోతి):

సదర్ వేడుకలను ఘనంగా నిర్వహించి యాదవుల ఐక్యతను చాటాలని రాజ్యసభ సభ్యులు (ఎంపీ) మందాడి అనిల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈనెల 10వ తారీఖున షాద్ నగర్ ముఖ్య కూడలిలో జరిగే యాదవుల ప్రత్యేకమైన సదర్ పండుగకు రావాలని సదర్ ఆహ్వాన కమిటీ సభ్యులు ధారమోని బక్కన్న యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, నడికూడా యాదగిరి యాదవ్, షాబాద్ మల్లేష్ యాదవ్,



నడికూడ రఘునాథ్ యాదవ్, తుమ్మల నరసింహులు యాదవ్ తదితరులు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ని హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతు పార్టీలకతీతంగా జరుపుకునే సదర్ పండుగ రాష్ట్రంలోనూ ప్రత్యేకంగా నిలిచిందని అన్నారు. అలాగే ఈ సదర్ పండుగకు ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# విక్టరీ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ని ప్రారంభించిన ఎంపీ జితేందర్ రెడ్డి

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, రఘునాథ్ యాదవ్




శేరిలింగంపల్లి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ లో నూతన విక్టర్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ నీ ప్రారంభించిన ఎంపీ జితేందర్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పాల్గొన్న క్రీడా శాఖ ప్రత్యేక ప్రతినిధి సలహాదారుడు ఎంపీ జితేందర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్.కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే టాప్-2 బ్యాడ్మింటన్ బ్రాండ్ విక్టర్ రాకెట్స్ సెంటరు కొండాపూర్, హైదరాబాద్ లో ప్రారంభించినందుకు ఆనందంగా ఉందని, తెలంగాణ నుండి మన భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే ప్రతి క్రీడాకారునికి కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ప్రోత్సాహం ఉంటుందన్నారు. క్రీడాకారులందరూ కష్టపడి మన రాష్ట్రానికి అలాగే మన దేశానికి క్రీడల్లో మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ బ్యాడ్మింటన్ స్టార్స్ అశ్విని పొన్నప్ప, హెచ్ఎస్ ప్రణయ్, నటి రెజినా కసాండ్రా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

- ఆసుపత్రిలో రోడ్డు ప్రమాద బాధితుల పరామర్శ



యాచారం, నవంబర్ 05 (ప్రజాజ్యోతి):

రోడ్డు ప్రమాద బాధితులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తనయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. ఈనెల 4న మండల కేంద్రంలోని డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఈనెల 4న కారు ఆటో ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో నంది వనపర్తికి చెందిన మహిళ మృతి చెందగా పలువురు గాయపడ్డారు. గాయపడిన వారంతా మాల్ పీపుల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న అభిషేక్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ గజ్జ రామకృష్ణ యాదవ్ మొదట ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన మహిళ మృతదేహాన్ని పరామర్శించారు. అనంతరం చికిత్స పొందుతున్న బాధితుల్ని పరామర్శించి వారికి ధైర్యం నింపి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల్ని కలిసి బాధితులు త్వరలోనే కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ,బిలకంటి శేఖర్ రెడ్డి, కొడవకంటి శ్రీనివాస్ రెడ్డి, అమృతాసాగర్ ఇతర మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## రాహుల్ గాంధీ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



జగదేవపూర్:నవంబర్05(ప్రజాజ్యోతి)

కుల గణన పై మేదావులతో చర్చించడానికి హైదరాబాద్ వస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీకి స్వాగతం పలుకడానికి జగదేవపూర్ మండల్ నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు, తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ గజ్వేల్ నలుమూలల నుంచి బండారు శ్రీకాంత్ నాయకత్వంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ రాకతో తెలంగాణ ప్రజల్లో బిసి కుల గణన పై ఆశలు చిగురించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అభ్యర్థి బునారి రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి బిరిగే నర్సింలు , గౌస్, రతన్, బొక్కల నర్సింలు, రాగం అనిల్, మర్కుక్ మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రభుదాస్, వెంకటేష్, రామచంద్రం, రాజు, ఐలయ్య, మల్లేశం, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల గణన సద్వినియోగం చేసుకోవాలి

**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంది రాజు**

తొగుట నవంబర్05( ప్రజా జ్యోతి):



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు రిజర్వేషన్ పెంచే విధంగా కుల గణన ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు కులగణనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులగణన వల్ల ఎస్సీ ఎస్టీ బీసీలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ కోసం కట్టుబడి పని చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కులగణనకు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటికి వచ్చిన అధికారులకు పూర్తి వివరాలు చెప్పాలని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రులు, టీచర్లు ఓటు నమోదు చేసుకోండి

నారాయణఖేడ్, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించేందుకు ఓటును ఆఫ్లైన్ లేదా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పటేల్ పిలుపునిచ్చారు. రాబోయే ఉమ్మడి జిల్లా మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, టీచర్ల శాసనమండలి ఎన్నికల్లో ఓటరు హక్కు వినియోగించేందుకు 2021 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులని తెలిపారు. అర్హులైన వారు ఫారం-18ను పూర్తిచేసి నవంబర్ 6లోపు తమ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉందని మోహీద్ పటేల్ సూచించారు.

## బ్యాంకుల వద్ద లావాదేవీలు చేసే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి





మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 05 (ప్రజా జ్యోతి):

మంగళవారం రోజు ఉదయం మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మక్తల్ ఎస్బిఐ బ్యాంక్, హెచ్డిఎఫ్సి బ్యాంకుల వద్ద పరిసరాల్లో ఉన్న ప్రజలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనంతరం బ్యాంకుల వద్ద కస్టమర్లకు లావాదేవీలు జరిపే సమయంలో అమౌంట్ ఇంటికి తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులలో, ఏటీఎంలో వద్ద ప్రతిరోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని, అధిక మొత్తం లో డబ్బులు డ్రా చేసే సమయంలో, తీసుకొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డ్ ఇవ్వరాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొంగలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుపోయే సమయంలో వెంట ఫాలో అయి మార్గమధ్యలో ఎక్కడైనా ఆపిన ప్రజలందరు చూస్తుండగానే రెప్పపాటు కాలంలోనే దొంగతనాలు చేసి తప్పించుకోని వెళ్లడం జరుగుతుందని కావున బ్యాంకు వచ్చే ప్రజలు కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ తెలిపారు.

## మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు:ఎస్సై అశోక్ బాబు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 05 (ప్రజా జ్యోతి):



వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యపానం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ అశోక్ బాబు తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈ రోజు సాయంత్రం ప్రధాన రహదారిపై ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. అలాగే కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రేస్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎస్ఐ గారు కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## మతాన్ని కించపరుస్తూ పోస్టు పెట్టిన వ్యక్తి అరెస్ట్

నాగర్ కర్నూల్, నవంబర్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఒక మతాన్ని కించపరుస్తూ, సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన కుల్కుంధా కారి శివాజీ, తండ్రి చిన్న హుస్సేన్ ని అరెస్టు చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి అచ్చంపేట పట్టణ కేంద్రంలో శివాజీ వృత్తి రిత్య మటన్ షాపు నిర్వహిస్తూ పట్టణంలో జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా ఈనెల రెండో తేదీ నాడు అందాజా సాయంత్రం 6 గంటల సమయంలో తన వాట్సాప్ గ్రూపు నందు మరో మతాన్ని కించపరుస్తూ, సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగిందని. ఈ పోస్టు విషయంపై అచ్చంపేట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు అందగా రమేష్ ఎస్సై కేసు నమోదు చేసి నిందితునికి కోర్టు నందు హాజరు పరచడం జరిగిందని అచ్చంపేట ఎస్సై రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో మతానికి సంబంధించి రెచ్చగొట్టే అభ్యంతరమైన విషయాలను పోస్ట్ చేస్తే, ఎంతటి వారినైనను ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# చేపల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న:పనుముల తిరుపతిరెడ్డి

**-చేపల ఉత్పత్తిని పెంచుతాం.కొడంగల్ డెవలప్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్05:**




నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో మన్నాపూర్ మరియు మద్దూరు కాచెరువులో ఉచిత చేప పిల్లలను ముదిరాజుల అభ్యున్నతికి చెరువుల్లో వదిలిపెట్టరు తెలంగాణా రాష్ట్రంలో ఈ వర్షాకాలం పుష్కలంగా కురవడం ద్వారా చెరువుల నిండా నీరు నిలవడంతో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని చేపట్టారు చేపల ఉత్పత్తికి పెంచుతామన్నారు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తపల్లి,మద్దూరు మండలాల్లో చేపల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి రహ్మాన్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ బీములు,పిఏసీయస్ అధ్యక్షులు నర్సింలు,మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, కే తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, నిడ్జింత మత్స్య శాఖ అధ్యక్షుడు విజయ్ విరేశ్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి,చెన్నప్ప నగేశ్ రాజు తదితరులు పాల్గొన్నారు....

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ అశోక చక్రవర్తి

**నారాయణఖేడ్:**



మండలం వెంకటాపూర్ గ్రామ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నారాయణఖేడ్ రెవెన్యూ డివిజన్ అధికారి అశోక చక్రవర్తి, తాసిల్దార్ భాస్కర్, ఏఈఓ సురేష్ తో కలిసి మంగళవారం ఆకస్మిక తనిఖీసారు. వెంకటపూర్ గ్రామానికి చెందిన ఒక రైతు మలగొండ రెవెన్యూ డివిజన్ అధికారికి ఫోన్ చేయడంతో స్పందించిన డివిజన్ అధికారి వెంటనే వడ్ల కొనుక్కుని కేంద్రానికి చేరుకొని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎందుకు రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎందుకు తూకం చేయడం లేదని ప్రశ్నించడంతో వెంటనే స్పందించిన రెవెన్యూ డివిజన్ అధికార అశోక చక్రవర్తి రైస్ మిల్ యజమానులతో మాట్లాడారు, అదే విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్లారు. రైతులు పండించిన ధాన్యాన్ని సెంటర్లో తెచ్చి ఆరబెడుతూ ఉన్నారు వాటిని తూకం చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రైస్ మిల్ యజమానుల ఇబ్బంది కారణంగా వడ్లను తూకం చేయడం లేదని ఆర్డిఓ పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సి ఎ సాయిలు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు నెరవేర్చని సర్కార్ టీచర్ల హక్కులను కాలరాస్తున్నారు






**-సమస్యలపై దశలవారీగా పోరాటాలు చేస్తాం**

**-తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్**

**-కలెక్టరేట్ ఎదుట టీచర్ల ఆందోళన.. అడిషనల్ కలెక్టర్ కు వినతి**

**మెదక్ (ప్రజాజ్యోతి )**

ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో తెలంగాణ సర్కార్ పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ విమర్శించారు.టీచర్ల హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు.సమస్యలపై దశలవారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట టీచర్లు ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా నవాత్ సురేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏ లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.పీఆర్సి రిపోర్ట్ తెప్పించుకొని 60శాతం ఫిట్మెంట్ తో అమలు చేయాలన్నారు.ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు.జీఓ 317 బాధితులకు వెంటనే న్యాయం చేయాలన్నారు. జిపిఎఫ్ పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జీవో 317 విషయంలో ప్రభుత్వం నియమించిన కమిటీ ఇచ్చిన నివేదికను బయటపెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్, ఆర్వి రామారావు, తపస్ మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి, మహిళా ఉపాధ్యక్షులు మాధవి, రేఖ,సుమతి,విజయ,సంగీత,ప్రశాంత, తపస్ జిల్లా బాధ్యులు వెంకటస్వామి, చక్రవర్తి, కమ్మరి రవీందర్, నరేందర్ గౌడ్,మాధవ రెడ్డి, శ్రీధర్రెడ్డి,కృష్ణమూర్తి,మల్లేష్,ప్రవీణ్, తపస్ అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసిటిఎస్ ఈఈ 327 యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగరాజు

**అందోలు, నవంబర్05 (ప్రజాజ్యోతి):**



ఐఎన్టియుసిటిఎస్ ఈ ఈ 327 యూనియన్ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో భాగంగా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏ. నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ప్రాంతీయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కంపెనీ కార్యదర్శి కే భూపాల్ రెడ్డి సంగారెడ్డి యూనియన్ భవనంలో నూతన కార్యవర్గ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. జోగిపేట డివిజన్ నుండి ఉపాధ్యక్షులుగా ఏ. నాగరాజు, యు జనార్ధన్, సంయుక్త కార్యదర్శిగా జి.రమేష్ కుమార్, షరీఫ్, భషిరుద్దీన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తరపున తన వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి సర్కిల్ అధ్యక్షులు, డి.వీరయ్య, కార్యదర్శి శ్రీకర్ రెడ్డి, కోశాధికారి పి.వేంకటేశము, కార్యనిర్వహక అధ్యక్షులు వినోద్, ఈశ్వరప్ప, గోవింద రావు సభ్యులు పాల్గొన్నారు.

## కొనుకోలు కేంద్రాలలో ధాన్యం కోనేది ఎప్పుడు

**-అలంకరణ కోసమే కేంద్రాలు ప్రారంభించారు.**

**- CPM మెదక్ జిల్లా కార్యదర్శి కదారి నర్సమ్మ.**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 5**

అలంకరణ కోసం మాత్రమే జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు ప్రజా ప్రతినిధులు శైలి ఉందని CPM మెదక్ జిల్లా కార్యదర్శి కదారి నర్సమ్మ విమర్శించారు. మంగళవారం కౌడిపల్లి మండల కేంద్రంలో వడ్లు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారుగా నెలరోజులుగా కొనుగోలు కేంద్రాలకు రైతులు వడ్లు తీసుకొచ్చిన నేటివరకు సెంటర్లలో వడ్లు కొనకపోవడం సిగ్గుచేటని మండిపడారు. రైతులు దూకి దుని, పంట పండించి కలలా వడ్లకు తెచ్చిన కొనుగోలు కాకపోవడంతో వడ్లకు కావాలి కాయలేక ఇబ్బందులు ఎదురుకొంటున్నారని అన్నారు. ఒకవైపు వర్షాలు కురిసిన్నపుడు కలలో కొవ్వతులు వేసుకొని ఒకొక్క గింజను కాపాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వర్షంలో తడిసిన ధన్యని ఇప్పటికే 2,3 సార్లు ఎండ పెట్టిన రైతు కలలో కాంతి లేకుండపోయిందని గుర్తుచేసారు. మరోవైపు నెల రోజులుగా వడ్లు ఎండపోయడం కోసం తెచ్చిన టాపర్ల కిరాయిలు తడిసి మోపడవుతున్న ప్రభుత్వం మాత్రం అర్బతంగా కేంద్రాలలో ఫొటోలు దిగరే తప్ప ఎక్కడ ఒక గింజ కొనుగోలు చేయకపోవడం సరైనది కాదని అన్నారు. 2, 3 రోజులలో జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొన్నని పక్షంలో CPM ఆధ్వర్యంలో రైతులతో పెద్ద ఎత్తున్న ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కదారి నాగరాజు, సభ్యులు మల్లేశం, శేఖర్ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడికి తీవ్రగాయలు




**కంగ్టి, నవంబర్ 5(ప్రజాజ్యోతి)**

రోడ్డు దాటుతున్న బాలుడికి బైకు ఢీకొని తీవ్ర గాయాలైన సంఘటన కంగ్టి మండలం రాంతీర్థ్ వద్ద మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన అనిల్ తమ బంధువులు ఇంటికి వెళ్లి తిరిగి తమ గ్రామానికి వచ్చాడు. స్థానిక బస్టాప్ నుండి అవతల రోడ్డు దాటుతుండగా అటువైపు నుండి స్పీడ్ గా వస్తున్న బైక్ అదుపుతప్పి బాలుడికి ఢీకొంది. తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్ లో ఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కల్లు సీసాలో జల్లపురుగు కాట్రాల గ్రామంలో అలజడి ఆందోళన చెందుతున్న గ్రామస్తులు

**రామాయంపేట ప్రజా జ్యోతి నవంబర్ 5**



రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో నిత్యం గ్రామస్తులు సేవించే కలులో జల్లపురుగు వచ్చిందని స్థానిక నర్సింలు అనే వ్యక్తి బహిరంగంగా అందరికీ చూపడం జరిగింది తనకు కలు వీసా లో పై భాగంలో స్టిక్కర్ ఉండడం వల్ల తనకు కనిపించలేదని కానీ కొద్దిగా సేవించిన తర్వాత జెల్లపురుగు కనిపించిందని ఆయన తెలుపడంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున కలవరం చెందడమే కాకుండా ఆందోళన వ్యక్తం చేశారు ఈ వార్త వాట్సాప్ లో చెక్కలు కొట్టడంతో గ్రామస్తులు మరింత ఇబ్బంది పడుతున్నామని తెలియజేయడం జరిగింది

## టిపిటిఎఫ్ కార్యవర్గం..ఏకగ్రీవం





**పాపన్నపేట,అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ పాపన్నపేట మండల నూతన కార్యవర్గ శాఖను మంగళవారం ఎల్లాపూర్ ప్రాథమికొన్నత పాఠశాలలో ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడిగా ఇ.బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎం.రమేష్, ఉపాధ్యక్షులుగా గన్ను, కిషన్, అనిల్ కుమార్, లక్ష్మి, షాహిన్ బేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాష్ట్ర కార్యదర్శి రామ్ కిషన్ విచ్చేసి మాట్లాడారు. రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ ద్వారా పారదర్శకత

**– రైస్ మిల్లర్ రా కారణంగానే ధాన్యం కొనుగోలులో జాప్యం**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 5**




గత ప్రభుత్వ హయాంలో చేసిన పాపాలే నేడు ధాన్యం పోకుండా రైతుల పాలిట శాపంగా మారిందని రైస్ మిల్లర్ రా జాప్యంతోనే కొనుగోలు ఆలస్యమైందని త్వరలో సాఫీగా కొనుగోలు జరుగుతుందని రైతులు అధైర్యపడవద్దని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు సూచించారు మంగళవారం మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కొంతమంది రైస్ మిల్లలతో కుమ్మక్కై చేసిన ధాన్యం కుంభకోణంతో నేడు ధాన్యం కొనుగోలు విషయమై అస్తవ్యస్తంగా మారిందని గత ప్రభుత్వ చేసిన తప్పులే నేడు రైతుల పాలిట శాపంగా మారాయన్నారు కొంతమంది టిఆర్ఎస్ బడా నాయకులు కోట్ల రూపాయల ధాన్యం నిలువలను గోల్మాల్ చేసి ప్రభుత్వానికి నష్టం చేశారని దాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక సబ్ కమిటీ ని ఏర్పాటు చేసిందని దాని ద్వారా మిల్లర్ల ద్వారా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని అన్నారు ప్రభుత్వంతో రైస్ మిల్లర్ యాజమాన్యులు చర్చలు జరుపుతున్నారని మిల్లర్ అబిష్టి మేరకు రవాణా చార్జీ మిల్లర్ కమిషన్ పెంచామని అన్నారు త్వరలో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరుగుతుందని అన్నారు కావాలని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు నమ్మే ప్రసక్తి లేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రఘు జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి కృష్ణ సత్యనారాయణ రాజు పర్వతాలు శేఖర్ చిన్నం రెడ్డి గోవిందపల్లి రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆర్చరీ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన రాజును శాలువాతో సన్మానించిన

**-ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక సేవకురాలు సుల్తానా ఉమర్**

**రాయపోల్ నవంబర్ 4 ప్రజా జ్యోతి**



తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖ న్యాయవాది తలకొక్కుల రాజుకు ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాదీ సామాజికవేత్త తలకొక్కుల రాజు తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. భారత దేశంలో ప్రాచీన రాజుల కాలంలో విలువిద్య ఎంతో ప్రముఖమైనదని అలాంటి విలువిద్య ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతికత పరిజ్ఞానంతో నగరాలకే ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమైందని అలాంటి ఆర్చరీ క్రీడాలను రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను ప్రోత్సహించి ఆర్చరీ క్రీడలలో నిష్ణతులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల ఆత్మహత్యల పాపం బిఆర్ఎస్ దే

**చిన్నకోడూర్ ,నవంబర్ 5(ప్రజా జ్యోతి):**



గడిచిన 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలన లో గ్రామ పంచాయతీ ల పాలన చాలా ఆధ్వణంగా ఉండేది అని .కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మీసం .మహేందర్ యాదవ్ విమర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హాయం లో కనీసం గ్రామపంచాయతీ లో పని చేస్తున్నా కార్మికులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉండేది అని గుర్తుచేశారు. అంతేకాకుండా సర్పంచ్ ల జీతాలు మరియు బిల్లులు చెల్లించకుండా రాష్ట్రం లో ఎందరో సర్పంచ్ ల ఆత్మహత్య కు . కేసీఆర్ .కుటుంబం కారణమయ్యారని. దుయ్యాబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన సంవత్సరం గడవకముందే సర్పంచ్ లజీవితాలు బిల్లులు రాక ఆగ మాయ్యాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడడం సిగ్గు చెటన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం లో వున్నప్పుడు చేసిన పనులకు బిల్లులు రాకఅప్పులపాలై ఎందరో మంది సర్పంచ్ లు హాత్మా హత్య లుచేసుకుంటే బీ ఆర్ ఎస్ నాయకులు పరామర్శించలేదు అన్నారు. అధికారం కోల్పోయాక సర్పంచ్ లపై మొసలి కన్నీరు కారుస్తూ మరోసారి తన అబద్దలతో సర్పంచ్ లను మోసం చేస్తున్నా. బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లుదు రాజకీయలు మానుకోవాలన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధర్నా చౌక్ ఎత్తివేసి నిరసన తెలియజేకుండా హౌస్ అరెస్ట్ లు చేసి ప్రశ్నిస్తే దేశ ద్రోహం కేసులు పెట్టి ఒక నయ నిజాం లాగా రైతుల చేతులకు బేడీలువేసిన చరిత్రమీదన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు కోర్రి శంకర్ నాయకులు నముండ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు

# తిరుమలాపూర్ లో కిడ్నాప్ కలకలం

- అనంతరం వదిలి వెళ్లిన కిడ్నాపర్లు
- మండల వ్యాప్తంగా చర్చనీయ అంశంగా ఘటన
- ఘటనపై దర్యాప్తు జరుపుతున్న పోలీసులు
- దుండగులను త్వరగా పట్టుకోవాలని కోరుతున్న గ్రామస్తులు




**రాయపోల్ /దౌల్తాబాద్ నవంబర్ 4 ప్రజా జ్యోతి:** పచ్చని పల్లెలో కిడ్నాప్ కలకలం ఆ గ్రామస్తులను కలవరింతకు గురిచేసింది. ముక్కు పచ్చలారని ఓ చిన్నారిని చాక్లెట్ ఆశ చూపి కారులో తీసుకెళ్లిన దుండగులు నాలుగు గంటల అనంతరం మళ్లీ తిరిగి గ్రామ సమీపంలో వదిలి వెళ్లడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ ఈ ఘటనతో మండలం మొత్తం ఉలిక్కిపడింది. పిల్లల భద్రత గురించి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్రామస్తులు బాలిక తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రాములు లక్ష్మీల కుమార్తె పల్లవి స్థానిక ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. కాగా సోమవారం పల్లవి 11 గంటల సమయంలో స్నేహితురాలు ఇంటికి నోట్ బుక్ కోసం వెళ్లగా కారులో వచ్చిన దుండగులు చాక్లెట్ ఇస్తామని నమ్మబలికారు. వద్దని పల్లవివారించగా కారులోంచి దిగిన ఒక దుండగుడు పల్లవి తీసుకెళ్లి కారు డిక్కీలో వేసుకొని వెళ్లిపోయారు. ఉదయం సుమారు 12 గంటల ప్రాంతం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బాలికను కారులో బంధించి వివిధ ప్రాంతాలను తిప్పిన దుండగులు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో తిరుమలాపూర్ గ్రామ సమీపంలో బాలిక పల్లవిని విడిచి వెళ్లారు. కాగా అనంతరం బాలిక కుటుంబ సభ్యులు దౌల్తాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గ్రామంలో ఉన్న సిసిటీవీల ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు జరుపుతున్నారు. దుండగులను త్వరగా పట్టుకోవాలి: బాలిక తండ్రి రాములు ప్రశాంతమైన పల్లెలో కిడ్నాప్ లకు పాల్పడే దుండగులు వచ్చి పిల్లలను తీసుకెళ్లడం తల్లిదండ్రులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తుంది. నా బిడ్డకు ఇది పునర్జన్మ. ఇలాంటి ఘటన మళ్లీ పునరావృతం కాకుండా, మరి ఏ తల్లిదండ్రి బిడ్డల రక్షణ విషయంలో ఆందోళన చెందకుండా ఉండాలంటే దుండగులను త్వరితగతిన పట్టుకొని తగిన శిక్ష విధించాలని కోరుతున్నాను.

# ముదిరాజుల సంక్షేమమే ధ్యేయం



-ముదిరాజ్ సంఘం మండల నూతన అధ్యక్షులు పల్లెమోని సుదర్శన్

**(ప్రజాజ్యోతి నవంబర్05/తలకొండపల్లి)** మండల ముదిరాజుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని తలకొండపల్లి మండల ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులు పల్లెమోని సుదర్శన్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని దేవకి గార్డెన్, ఫంక్షన్ హాల్లో మంగళవారం మండల ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు బోళ్ల యాదగిరి ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ ఏర్పాటు సమావేశానికి ముఖ్య అతిథులుగా ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు పుట్ట శేఖర్, ఎఫ్ సి ఎస్ డైరెక్టర్ ముక్కాల వెంకటయ్య, కల్వకుర్తి మార్కెట్ మాజీ డైరెక్టర్ శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల సంక్షేమం అభివృద్ధి కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏ కి మార్చాలని, ఉద్యోగ రాజకీయాలలో ప్రాధాన్యత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలకు బదులుగా మత్స్యకార సొసైటీల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని కోరారు. అనంతరం మండల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు పల్లెమోని సుదర్శన్ ముదిరాజ్ వెల్జాల్, ఉపాధ్యక్షులు సప్పిడి మల్లేష్ ముదిరాజ్ చౌదర్పల్లి, రాజమణి రవి ముదిరాజ్, కార్యదర్శి నూకం మహేష్ ముదిరాజ్ తలకొండపల్లి, ప్రధాన కార్యదర్శులు పుట్ట పాండు ముదిరాజ్ తలకొండపల్లి, చప్పిడి తిరుపతి ముదిరాజ్ వెంకటరావుపేట్, సలహాదారులు రొయ్యల యాదయ్య ముదిరాజ్ తలకొండపల్లి, కావలి పరశురాములు ముదిరాజ్ అంతారం, కోశాధికారులు శివానంద్ ముదిరాజ్ పడకల్, ఆర్ మల్లేష్ ముదిరాజ్ ఎడవల్లి, కార్యవర్గ సభ్యులు గొర్రె మల్లేష్ ముదిరాజ్ వెంకటాపూర్, బయ్య శీనుముదిరాజ్ మాదాయపల్లి, చింతకాయల లక్ష్మణ్ ముదిరాజ్ వెల్జాల్, ఇంజమూరి నరసింహ ముదిరాజ్ వెల్జాల్, చప్పిడి హుస్సేన్ ముదిరాజ్ వెంకటరావుపేట్, ముక్కాల రవి ముదిరాజ్ వెంకటరావుపేట్, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ ముదిరాజ్, మాజీ సర్పంచులు భక్తి కుమార్ ముదిరాజ్, బాల కిష్టయ్య ముదిరాజ్, దాసమోను చంద్రయ్య ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్లు పద్మ అనిల్ ముదిరాజ్, నరేష్ ముదిరాజ్ మెదక్ పల్లి, ముదిరాజ్ సంఘం మండల యూత్ అధ్యక్షుడు పుట్ట నాగరాజ్, రొయ్యల యాదయ్య, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, అడ్వకేట్ రొయ్యల తిరుపతయ్య, నరేష్ ముదిరాజ్, ఈసారి శ్రీకాంత్ ముదిరాజ్, ఎఫ్ సి ఎస్ చైర్మన్ బోలో యాదగిరి, నూకం శేఖర్, బక్కి యాదగిరి, ముక్కాల రాజు ముదిరాజ్, బోళ్ల బాలయ్య, పుట్ట రాములు ముదిరాజ్, పుట్ట లక్ష్మణ్ ముదిరాజ్, పరిగే కృష్ణయ్య ముదిరాజ్ , నేరేడు సుధాకర్ ముదిరాజ్, తుపాకుల పవను ముదిరాజ్, నేరేడు నరేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# తరలి వెళ్ళిన..హస్తం శ్రేణులు



**పాపన్నపేట,అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటన, కులగణనపై మేధావులు, వివిధ వర్గాలతో అభిప్రాయ సేకరణ సందర్భంగా మండల హస్తం శ్రేణులు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కి మంగళవారం తరలి వెళ్లారు. అగ్రనేతకు హస్తం శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు లింగంపేట నరేందర్ గౌడ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ముశెట్టి కిష్టయ్య, బాబర్ పటేల్,ప్రవీణ్ గౌడ్,టప్పా రాములు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు టై బెల్ట్ లు పంపిణీ



**చిన్నకోదూర్ నవంబరు 5 (ప్రజాజ్యోతి):** ఇబ్రహీంనగర్ జెడ్ .పి హెచ్ .ఎస్ పాఠశాలలో నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ టి.ప్రకాష్ గౌడ్ ఎం.ఈఓ..యాదవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లవేళల అండగా ఉంటామని అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ నాయకం సంజీవ్, సిహెచ్ .సురేష్ గౌడ్, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నిక



**కోహెడ, నవంబర్ 05 (ప్రజా జ్యోతి)** తీగలకుంట పల్లి గ్రామంలో.. మంగళ వారం రెడ్డి సంఘం కమిటీని , గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు తడకల రాజ గోపాల్ రెడ్డి సమక్షంలో.. సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతన అధ్యక్షుడిగా వట్టిపెల్లి మాధవరెడ్డి, ఉపాధ్యాక్షునిగా ఇట్టిరెడ్డి నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గొట్టం తిరుపతిరెడ్డి, కోశాధికారిగా మెట్టు సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శిగా వట్టిపెల్లి రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మెత్కుల లింగారెడ్డి, భట్టు రవీందర్రెడ్డి, మూల రాజిరెడ్డి, ఇట్టిరెడ్డి మహేందర్రెడ్డి, ఇట్టిరెడ్డి తిరుపతిరెడ్డి, దాసెట్టి ఆశిరెడ్డి, కర్రెల బాపురెడ్డి, చిలుపూరి రాంరెడ్డి, ఇట్టిరెడ్డి బాల్రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన పదవి బాధ్యతలు చేపట్టిన మాధవరెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సంఘం పటిష్టతకు పాటుపడతానని తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షుడుగా కేతరాజు నరసింహ

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 5( ప్రజాజ్యోతి )**



రంగారెడ్డి జిల్లా బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షులుగా కేతరాజు నరసింహ ఎన్నికయ్యారు. మంగళవారం రాజేంద్రనగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శిగా పల్నాటి యాదయ్య, కోశాధికారిగా పున్నం శ్రీను, 11 మంది కార్యవర్గ సభ్యులను 16 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తన ఎన్నికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, బీసీ సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ నాయుడుకు కేతరాజు నరసింహ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్ఎస్ క్రికెట్ అకాడమీ నుండి రంజి ట్రోఫి కి ఎంపికైన రాజ్

**ధారూర్ నవంబర్ 05(ప్రజా జ్యోతి)**




మండల పరిధిలోని పిసిఎం తండా గ్రామ పంచాయతీ శేరిగడ్డ తండా కు చెందిన క్రికెట్ కోచ్ లు రమేష్ సంతోష్ లు అన్నదమ్ములు వీరు ఇరువురు గత పది సంవత్సరాలుగా వికారాబాద్ ప్రాంతంలో క్రికెట్ మక్కువ ఉన్న పేద విద్యార్థులకు క్రికెట్ కోచింగ్ ఇస్తూ క్రికెట్ అకాడమీ కోచింగ్ సెంటర్ ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగాఎస్ఎస్ క్రికెట్ అకాడమీ వికారాబాద్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా శిక్షణ తీసుకున్న విద్యార్థి రాజ్ అరుణాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ నుండి రంజీ ట్రోఫీకి ఎంపిక కావడం.మా కృషికి దగ్గర ఫలితం అని తన జీవిత లక్ష్యానికి మార్గం నిర్దేశించిన కోచ్ రమేష్ , సంతోష్ లకు రాజ్ ధన్యవాదాలు తెలిపారు.రాజ్ సెలక్షన్ అవ్వడం పట్ల కోచ్ హర్షం వ్యక్తం చేశారు. వికారాబాద్ నుండి ఇంకా ప్రతిభగల విద్యార్థులను ముందుకు పంపించడానికి ఎస్ఎస్ క్రికెట్ అకాడమీ వికారాబాద్ లో ఉన్న క్రికెట్ ఆటపై మరింత ప్రతిభను కనబరిచే విధంగా తోడ్పాటును అందిస్తామని వారు అన్నారు.ప్రభుత్వం నుంచి కొంతమేర తోడ్పాటున అందిస్తే నిరుపేద విద్యార్థులకు క్రీడలలో నైపుణ్యం పెంచిమరింత ముందుకు సాగే విధంగా మా వంతు కృషి చేస్తామని అన్నారు.

## గుండెల్లోనే కాదు గుండెపైన అభిమానాన్ని చాటుకున్న వీరాభిమాని

**బొంరాస్ పేట్ నవంబర్ 05 ప్రజా జ్యోతి:**

బొంరాస్ పేట్ మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామానికి చెందిన దశరథ్ రేవంత్ రెడ్డి గారిపై ఉన్న అభిమానాన్ని తన గుండెల్లోనే దాచుకోకుండా, తన గుండె పై రేవంత్ రెడ్డి బర్తడే గిఫ్ట్ గా చిత్రపటాన్ని (ట్యాటో) మంగళవారం రోజు వేయించుకున్నాడు. అయితే అతనిని బొంరాస్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగి శెట్టి విజయ్ కుమార్, నౌమాన్, అలీ,శివనంద్ పాల్గొనటం జరిగింది.

# పింఛన్లు పెంచకపోతే తాడోపేడో తేల్చుకుంటాం..

- విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య
- మాల్ లో ఆసరా పింఛనుదారుల ఆవేదన సభ
- నవంబర్ 26న తలపెట్టిన చలో హైదరాబాద్
- ఆసరా పింఛనుదారులంతా జయప్రదం చేయాలని పిలుపు



**యాచారం, నవంబర్ 05 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆసరా పింఛన్లు పెంచకపోతే నవంబర్ 26న ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య మండిపడ్డారు. మాల్ లో మంగళవారం ఆసరా పింఛనుదారుల ఆవేదన సభను నిర్వహించారు. జంగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని అన్నారు. అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచుతామని చెప్పిన ప్రభుత్వం పది నెలలు గడుస్తున్నా ఇంతవరకు పింఛన్ల పెంపు ఊసే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు పెంచుతుందని ఆసరా పింఛనుదారులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారని అయినా ప్రభుత్వం పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఆసరా పింఛనుదారులంత పింఛన్ల పెంపుకై కలిసికట్టుగా ఉంటూనే ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఈ క్రమంలో నవంబర్ 26న నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీరామదాసు వెంకటాచారి, గుద్దేటి సైదులు, జిల్లా అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు మంద లింగం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# కులగనన సర్వేపై తలకొండపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో శ్రీకాంత్ తాహసిల్దార్ నాగార్జున్

**(ప్రజాజ్యోతి నవంబర్05/తలకొండపల్లి)**



ఈనెల 6 నుంచి కుల గణనపై సర్వే నిర్వహిస్తాం తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 6 బుధవారం నుంచి కుల గణన పై సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీకాంత్, తాసిల్దార్ నాగార్జున తెలిపారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో కులగనన సర్వే పత్రాలతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 12,262 ఇండ్ల సర్వేలలో మొత్తం మొదటి విడత బుధవారం నుంచి ఈనెల 7, 8 తేదీలలో ప్రతి ఇంటికి సర్వే స్టిక్కర్లు అందజేస్తామన్నారు. రెండో విడతగా ఈనెల 9 నుంచి 18 తేదీ వరకు పది ఇండ్లకు ఒకరి చొప్పున మొత్తం 107 మంది ఎనిమిరేటార్ల కు గాను పదిమందిని సూపర్వైజర్లను నియమించినట్లు వారు తెలిపారు.13 మంది ఎన్నిము రేటర్ లో రిజర్వుల్లో ఉంచామని, మొత్తం 120 మందిలో 37 మంది ఎస్జీటి ఉపాధ్యాయులను, 133 మంది అంగన్వాడి ,ఆయా కార్యకర్తలను నియమించినట్లు వారు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి కులము ,ఆదాయము, రాజకీయ తదితర వివరాలతో కూడిన 54 కాలములను పూర్తి చేయనున్నట్లు వారు తెలిపారు . ఈ సర్వేకు వచ్చిన ఎన్నుమూరేటర్లకు ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరు సహకరించి ప్రభుత్వం నిర్వహించే సర్వేలను పూర్తి చేసేందుకు తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్రీకాంత్ తాసిల్దార్ నాగార్జున పాల్గొన్నారు.

# పట్నం నియోజకవర్గ అభివృద్దే తమ ధ్యేయం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- త్వరలో మున్సిపాలిటీకి మరిన్ని నిధులు కేటాయిస్తాం
- డ్రైనేజీ, రోడ్ల సమస్యలు శాశ్వతంగా తీరుస్తాం



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 05 (ప్రజాజ్యోతి):**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్దే తమ ధ్యేయం అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో రూ. 8 కోట్ల 9 లక్షల రూపాయలతో మున్సిపాలిటీ 2,6,9,10,12,14,20,21,22,24, వార్డులలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, వీధిలైట్లు, ఇంటింటికి మంచినీళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి మరి కొద్ది రోజులలో అధిక నిధులను కేటాయించి సమస్యలు శాశ్వతంగా తీరుస్తామని తెలిపారు. భాగ్యనగర్లో నెలకొన్న అండర్ డ్రైనేజ్ సమస్యను తొందరలోనే నిధులు కేటాయించి పనులు మొదలు పెడతామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. పట్నం రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి భాగ్యనగర్ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్, కౌన్సిలర్లు ఇంద్రాల రమేష్, భాను గౌడ్, ఆకుల మమత ఆనంద్, ఈర్లపల్లి సునీత వెంక రెడ్డి, పంది శంకరయ్య, మహమ్మద్ సుల్తానా బేగం, సీనియర్ నాయకులు గుర్నాథ్ రెడ్డి, కప్పరి లక్ష్మయ్య, పాండురంగారెడ్డి, తాళ్ల మహేష్ గౌడ్, చింతం రమేష్, ఈగల రాములు, శశిధరప్ప, సోమేశ్ అప్ప, కుమార్ అప్ప, సొప్పరి రవి, కప్పరి రాజు,తాళ్ల మహేష్, దొంతరమోని రాజు, పంది యాదయ్య, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# తాండూర్ నుంచి శబరి పాదయాత్ర



-బయల్దేరిన అయ్యప్ప స్వాములు ఆశీర్వాదం తీసుకున్న సోమశేఖర్ రెడ్డి , విశ్వనాథ్ రెడ్డి



బషీరాబాద్ నవంబర్05 ప్రజా జ్యోతి

తాండూర్ నియోజకవర్గానికి చెందిన అయ్యప్ప స్వాములు శబరిమలైకు మహా పాదయాత్ర బయలుదేరి వెళ్లారు ప్రతి ఏడాది తాండూర్ బషీరాబాద్ వివిధ గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు ఈ మహా పాదయాత్ర చేపడుతున్నారు. ఈ సంవత్సరం కూడా అయ్యప్ప మాల ధరించి స్వాములు బషీరాబాద్ తాండూర్ నుంచి బయలుదేరి మహబూబ్నగర్ నందు పాదయాత్ర బయలుదేరిన అయ్యప్ప స్వాముల నుండి జీవన్గి గ్రామానికి చెందిన డి.సోమశేఖర్ రెడ్డి, పి.విశ్వనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు కలిసి స్వాములను దర్శించుకొని వారి ఆశీర్వాదం తీసుకున్నారు స్వాముల పాదయాత్ర సవ్యంగా కొనసాగాలని అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పాడిపశువులలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

- పశు వైద్య అధికారి ఎస్ శ్వేత



ధారూర్ నవంబర్ 05(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని నాసన్ పల్లి గ్రామంలో పాడి పశువులలో ఉచిత గర్భకోశ శిబిరం చికిత్స నిర్వహించినట్లు మండల పశువైద్య అధికారి డాక్టర్ ఎస్ శ్వేత ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మాట్లాడుతూ.... ఈ వైద్య శిబిరంలో 35 ఆవులకు గేదెలకు గర్భకోశ పరీక్షలు చేయడం అలాగే 60 పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు ఇవ్వడం జరిగింది పశువులకుమేకల గొర్రె లకు నట్టల మందులు పంపిణీ చేసి రోగాల బారిన పడకుండా జాగ్రత్త తీసుకునే విధంగా వివరించడం జరిగిందని చుట్టుపక్కల గ్రామాలు ఇలాంటి వైద్య శిబిరాలను చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత,శ్యామ్ రావు గోపాలమిత్ర యాదయ్య. బాబురావు.రమేష్ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

- అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలి,
- అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి,
- లేదంటే చర్యలు తప్పవు,
- జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి హనుమంతరావు,



ధారూర్ నవంబర్ 05(ప్రజా జ్యోతి)

మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర ఉత్సవాలు ఈనెల 12 నుండి 17 వరకు ఆరు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందని అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులందరూ అందుబాటులో ఉండాలి లేదంటే చర్యలు తప్పవని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి హనుమంతరావు అన్నారు. మంగళవారం నాడు అన్ని శాఖల అధికారులతో మెథడిస్ట్ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ... గతంలో ఉన్న అనుభవాలను పరిగణలోకి తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని దోర్నాల్ గ్రామానికి వెళ్లే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు డైవర్షన్ ఏర్పాటు చేయాలని మెథడిస్ట్ ఉత్సవాల ప్రాంగణం ముఖ ద్వారం వద్ద ఉన్న రెండు స్తంభాలను వెంటనే తొలగించాలని అలాగే రెండు విద్యుత్ స్తంభాలను వేరే చోటికి మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. జాతర సమయంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని మండల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి స్టేషన్ ధారూర్ గ్రామం వరకు రోడ్డు కిరువైపులా మట్టి వేయాలని జాతర ప్రాంగణంలో భక్తులకు నీటి కొరత లేకుండా నిరంతరం మిషన్ భగీరథ నీళ్లు అందించాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. జాతర ప్రాంగణంలో ఆరు మినీ ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. విద్యుత్ నిరంతరంగా సరఫరా అయ్యేటట్లు విద్యుత్ శాఖ అధికారులు చూడాలని కొన్ని పరిస్థితులలో కరెంటు పోతే 500 కెపాసిటీ జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని అలాగే కాగ్నా నది ప్రవహిస్తుండడంతో నది పొడ్డున లైట్లు ఏర్పాటు చేయాలని జాతర ప్రాంగణంలో గొర్రెలు మేకలు, కోళ్లు వధిస్తుంటారు సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి వ్యర్థాలను గుంత తీసి అందులో వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే జాతర ప్రాంగణంలో నాగసముందర్ ధారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి మెడికల్ క్యాంపులో అన్ని రకాల మెడిసిన్ అందుబాటులో ఉంచాలని అలాగే 108 వాహనాన్ని కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని లేనియెడల చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లేశం,మండల అభివృద్ధి అధికారి నర్సింలు, తాహసిల్దార్ షాజిదా బేగం, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్, సీఐ రఘు రామ్,డిప్యూటీ తాహసిల్దార్ విజేందర్,ఎస్ఐ గోపాల్ గౌడ్, ఇరిగేషన్ ఏఈ మాధవి లత, ఫారెస్ట్ అధికారి హేమ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకుమార్, హైదరాబాద్ మెథడిస్ట్ రీజనల్ మెంబర్ గాబ్రియేల్, పాస్టర్ విజయ్ కుమార్,అబ్కారి శాఖ ఎస్ ఐ శ్రీనివాస్,మిషన్ భగీరథ అధికారి విజయకుమార్, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆశా వర్కర్లు గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపడానికి చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

-కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి



బొంరాస్ పేట్ నవంబర్ 5 ప్రజా జ్యోతి:

బొంరాస్ పేట్ మండల పరిధిలోని ఏర్పుమల్ల గ్రామ పరిధిలోని కాకరవాణి ప్రాజెక్ట్ లో మంగళవారం రోజు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 1,80,000 రూపాయల విలువ గల ఒక లక్ష 30 వేల పై చిలుకు చేప పిల్లలను ప్రాజెక్టులో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకటయ్య , జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ రాజేష్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జై కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలు గౌడ్, ఎంపీడీవో వెంకన్న గౌడ్,రామ్ రెడ్డి, వెంకట రాములు గౌడ్, సంతోష్ నాయక్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టాక్సీ వసూలు చేసే బాధ్యత ఎవరిది.

- అధికారులను నిలదీసిన గ్రామాల ప్రజలు



ధారూర్ నవంబర్ 05(ప్రజా జ్యోతి)

మెథడిస్ట్ ఉత్సవాలలో ఏర్పాటు చేసుకున్న దుకాణాలకు టాక్సీ వసూలు చేసే బాధ్యత గ్రామపంచాయతీకి మాత్రమే ఉందని మా గ్రామ రెవెన్యూ పరిధిలోకి వస్తుందని జాతర కమిటీ వాళ్లు బౌన్సర్లను పెట్టి ఒక్కొక్క షాపు నుండి పది వేలు ఇరవై వేల రూపాయలు వసూలు చేసుకుంటున్నారని ఇదెక్కడి న్యాయం అని అధికారులను గ్రామ ప్రజలు అడగడంతో అధికారుల నుండి ఎలాంటి సమాధానం లేదని వారు ఆరోపించారు. జాతర ముగిసిన తర్వాత చెత్తాచెదారంతో మురికి వాసన వస్తుందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి టాక్సీ వసూలు చేయడానికి గతంలో వెళ్లిన కారోబర్ ను జాతర కమిటీ సభ్యులు కొట్టడం జరిగిందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మాట్లాడుతూ.. జాతరలో బౌన్సర్లను పెట్టుకోకూడదని గ్రామ ప్రజలపై దౌర్జన్యాలు చేయకూడదని చేస్తే పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## గాడిపల్లి బ్రదర్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు తరలిన కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

కుల గణన అంశంపై హైదరాబాద్ కు వస్తున్న రాహుల్ గాంధీ పర్యటన కోసం సిద్దిపేట కు చెందిన గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి, గాడి పల్లి రఘువర్ధన్ రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో సుమారు 5000 మంది కాంగ్రెస్ నాయకులు వాహనాలలో మంగళవారం హైదరాబాద్ కు తరలివెళ్లారు

## దామర్ చెడ్ గ్రామంలో పశు వైద్యశిబిరం



**బషీరాబాద్ నవంబర్ 05 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో మంగళవారం రోజు పాడి పశువులలో ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంలో పశువైద్యాధికారి డాక్టర్ హతిరం మాట్లాడుతూ పాడి పశువులు పెంపక దారులు మేలు జాతి పశువులు పెంచి పాడి పరిశ్రమను పెంపొందించాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర పశుగాన అభివృద్ధి సంస్త వారి ఆధ్వర్యంలో పశు ఆరోగ్య చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. నాటి జాతి పశు వులుకు మేలు జాతి దూడలు పుట్టి అధిక పాలు దిగుబడి రాబట్టెందుకు కృత్తిమ గర్భాధారణ చేయించుకొని ఆర్థికంగా ఎదగడానికి ఎంతో గాను ఉపయోగపడుతుంది అలాగే ఆరు నెలలు దాటిన ప్రతి పశువుకు ఏడాదికి రెండుసార్లు గాలికుంటు వ్యాధి టీకలు తప్పనిసరిగా వేసుకోవాలి మీ పశువులను వ్యాధి సోకకుండా కాపాడుకోవచ్చు ఇందులో భాగంగా పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు కృతిమ గర్భాదరణ చుండి పరీక్షలు మాడలకు నటల నివారణకు గాలి కుంటి వ్యాధులకు టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ భీమ్ రెడ్డి, ఓస్ డి రవి ప్రశాంత్ గోపాలమిత్ర బస్వరాజ్, సదానంద్, గ్రామ సెక్రెటరీ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి



**చిన్నకోదూర్, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):**

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేయాలని.రైతులకురైతుబంధు పథకం అందించాలని డిమాండ్ చేశారు. మండల పరిధి చెర్ల అంకిరెడ్డిపల్లి గ్రామంలోని గంగాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభించారు ఈ సందర్భంగా గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ.ప్రభుత్వ మార్కెట్ యార్డ్ లోనే ధాన్యం విక్రయించాలి. దొడ్డు వడ్లకు కూడా బోనస్ 500 ఇవ్వాలని చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇవ్వడం ప్రశ్నించారు .రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. రైతులు అందరూ మార్కెట్ యార్డు కు వచ్చేటప్పుడు తప్పకుండా పట్టే దారిపాస్ పుస్తకం ఆధార్ కార్డు ,బ్యాంక్ అకౌంట్ ,జిరాక్స్లు తీసుకొని రావాలని అన్నారు .రైతులు దాన్యం ఆరబెట్టుకొని తీసుకొని రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ పరుశరాములు, సొసైటీ సీఈఓ నాగరాజు ,సొసైటీ సిబ్బంది పరశురాములు ,శ్రీకాంత్ ,రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**-ఎంపీడీవో కార్యాలయం ముందు సర్పంచ్ ల ధర్నా**
**-ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్ కు మెమోరండ**

**కొడంగల్ నవంబర్ 05 ప్రజాజోతి న్యూస్ :**

సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మాజీ జెడ్పిటిసి కోట్ల మహిపాల్, మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీములు లు అన్నారు. దౌల్తాబాద్ మండల సర్పంచ్ లు, ఎంపీటీసీలు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీనివాస్ కు మెమోరండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలలో సర్పంచ్ లు గ్రామ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహించి గ్రామ అభివృద్ధి చేసిన బిల్లులు రాకపోవడంతో తీసుకువచ్చిన అప్పులు కట్టలేక అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్న సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చెయ్యకపోవడం బాధాకరమన్నారు. మాజీ సర్పంచులపై బిల్లులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికే అప్పులు చేసి భరించలేక సర్పంచులు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు.




వెంటనే ప్రభుత్వం బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శిరీష రమేష్. అశోక్. నారాయణరెడ్డి. గోవిందు. బుడ్డప్ప. నరసింహారెడ్డి. నారాయణరెడ్డి. గోవింద్. అశోక్. రామ్ రెడ్డి. సోమయ్య. వెంకటేష్. బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి**

**కొడంగల్ నవంబర్ 05 ప్రజాజోతి న్యూస్ :**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి సూచించారు, దౌల్తాబాద్ మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య లతో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తెచ్చి విక్రహించి, మొదటి రకానికి క్వింటాలుకు రూ.2320/- రెండవ రకానికి రూ.2300/- మద్దతు ధర పొందాలన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని పొలాల దగ్గర ఆరబెట్టుకుని 17 శాతం తేమ వచ్చిన



ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , నారాయణపేట గ్రంథాలయ చైర్మన్ వర్ల విజయ్ కుమార్. మండల తహసిల్దార్ గాయత్రి. డీఎస్ఓ హరిబాబు. మాజీ ఎంపీపీ విజయ్ కుమార్. ప్రమోద్ రావు. మాజీ ఎంపిటిసిలు మంజుల దస్తప్ప. శివమ్మ. వీరన్న. చల్లాపూర్ మల్లేశం.పిఎసిఎస్ సీఈవో అనంతయ్య. ఏవో లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కంటాలను ప్రారంభించాలి

**చేర్యాల ప్రజాజ్యోతి :**

గత 15 రోజుల క్రితం నుండి వరి కోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించగా అధికార కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి పోటీపడి మండలంలోని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత పది, పదిహేను రోజుల క్రితమే ప్రారంభించారని కానీ మండలంలో ఇప్పటివరకు ఏ ఒక్క రైతు ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రారంభించి తూకాలు వేసి రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని వెంటనే తరలించే ఏర్పాట్లు వేగవంతం చేయాలని



సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున కమలాయపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొంగరి వెంకట మావో సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 15 రోజుల నుండి వరి కోతలు పూర్తి చేసుకుని రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చి ఆరబోసుకుని ఎదురు చూస్తున్నప్పటికీ కొనుగోల్లు చేపట్టకుండా, కాంటాలు ప్రారంభించకుండా కాలయాపన చేస్తుండడంతో రైతులు ఎదురుచూస్తూ వేసారి ప్రైవేటు వ్యాపారస్తులకు తమ ధాన్యాన్ని అమ్ముకుంటు రైతులు నష్టపోతున్నారని ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి ధాన్యాం కొనుగోలు కేంద్రాలకు తెచ్చినప్పటికీ ఐకెపి అధికారులు, కోపరేటివ్ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారని వెంటనే అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోల్లు ప్రారంభించి కాంటాలు పెట్టే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లర్లకు రైతుల ధాన్యాన్ని చేర్చే విధంగా అధికారులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రైతుల పట్ల చొరవ తీసుకోవాలని లేని పక్షంలో రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్, బట్టు నరసయ్య, శనిగరం తిరుపతి, కాళీ మల్లేశం, బైటి ఎల్లయ్య, కొలుపుల ఐలయ్య, ఖాళీ ఐలేని, ఎంటే శ్రీనివాస్, మల్లం బిక్షపతి, కర్రే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.